

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





శుక్రవారం 14 మార్చి 2025 పేజీలు 11


# చేనేత కళాకారులకు అండగా ప్రభుత్వం

## మంత్రి సీతక్క



సోమాజిగూడ/మేజర్ న్యూస్ తెలంగాణా ప్రభుత్వం చేనేతకళాకారులకు చేయూతను అందిస్తూ వారి అభ్యున్నతికి తోడ్పడుతుందని, దేశంలోని ప్రముఖ రాష్ట్రాలకు చెందిన చేనేతకారుల ఉత్పత్తులకు ఒక వేదికగా చేర్చి వినియోగదారులకు అందించిడం మంచి విషయమని మంత్రి సీతక్క అన్నారు. శ్రీనగర్కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట ఏర్పాటుచేసిన సిల్క్ ఎగ్జిబిషన్ ను గురువారం ఆమె ఎమ్మెల్యే పద్మావతిరెడ్డితో కలిసి సందర్శించారు. ఇక్కడి చీరలు చాలా అందంగా ఆకట్టుకునేలా ఉన్నాయని, చేనేతకారుల ఉత్పత్తులను తిలకించి అభినంది పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. మిగతా 2లో

# ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు

## మేయర్ గద్వాల్ విజయలక్ష్మి




హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):రంగుల పండుగ హోలీ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, హోలీ మన సమాజంలో ఐక్యతను, ప్రేమను, స్నేహాన్ని ప్రతిబింబించే పండుగని అన్నారు. హోలీ రంగుల పండుగని, ఈ పండుగ అందరికీ సంతోషాన్ని, ఆరోగ్యాన్ని, శాంతిని కలిగించాలని ఆకాంక్షించారు. నగర ప్రజలు హోలీ వేడుకలను జాగ్రత్తగా, సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# అక్రమ బంగ్లాదేశీల వెనుక రాజకీయ కోణం?

- అదనుగా మార్చుకున్న వ్యభిచార ముఠాలు
- బంగ్లాదేశీ యువతులతో అసాంఘిక కార్యకలాపాలు
- సనత్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో పట్టుబడిన నలుగురు
- నకిలీ ఆధార్, ఓటరు కార్డుల లభ్యంతో అనుమానాలు





సనత్ నగర్,మేజర్ న్యూస్: తూర్పు పాకిస్థాన్ గా ఒకప్పుడు పిలవబడిన ప్రస్తుత బంగ్లాదేశ్ పేరు ఇప్పుడు హైదారాబాద్ లో ఎక్కువగా వినిపిస్తోంది. ఇప్పటి వరకు దొంగ ఓట్లు వేయడానికే వారిని రాజకీయ పార్టీలు పెంచి పోషిస్తున్నాయనే ఆరోపణలు ఉండగా,వ్యభిచార కార్యకలాపాలకు బంగ్లాదేశీ యువతులను వినియోగిస్తున్నారనే వార్తలు సంచలనం రేకెత్తిస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయి పోలీసింగ్,పటిష్టమైన నిఘా వ్యవస్థలు ఉన్నప్పటికీ ఇటువంటి గలీజ్ దందాలు సాగడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పశ్చిమ బెంగాల్ నుంచి అక్రమంగా దేశంలోకి చొరబడి ఆధార్,ఓటర్ ఐడీలు పొంది భారతీయులుగా చలామణి అవుతున్నారన్న వార్తలు ప్రజల్లో ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి. ఇది జాతీయ భద్రతకే పెను సవాలుగా మారుతోందని భద్రత నిపుణులు చెబుతున్నారు. అసలు వారెలా ఆధార్ కార్డులు,ఓటర్ ఐడీలు పొందుతున్నారనే దానిపై జాతీయ,రాష్ట్ర స్థాయి ఇంటెలిజెన్స్ ఇప్పటికే లోతైన విచారణ చేపడుతున్నట్లు సమాచారం.

**★అక్రమ చొరబాట్లే ఆయుధం!!** బంగ్లాదేశీ అక్రమ చొరబాట్లు అధికంగా పశ్చిమ బెంగాల్ నుంచి జరుగుతున్నట్లు జాతీయ దర్యాప్తు సంస్థల విచారణలో వెల్లడైంది. అయితే వారిని కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే దేశంలోకి చొరబడనిస్తూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారనే పైకారణాలను రాజకీయంగా చూపిస్తున్నారు. శరణార్థులుగా కొందరిని గతంలో తీసుకొచ్చినప్పటికి గత కొన్ని దశాబ్దాల్లో వారి సంఖ్య దేశంలో విపరీతంగా పెరిగిపోయిందని ప్రభుత్వ వర్గాల లెక్కలు చెబుతున్నాయి. దిల్లీలోని షాహీన్ బాగ్ ప్రాంతాల్లో ప్రత్యేక కాలనీలే కాదు వారికి ఓటర్ ఐడీలు కూడా ఉన్నాయంటే ఓటు బ్యాంకు రాజకీయం ఎంతకు దిగజారిందో అర్థం చేసుకోవచ్చని నిపుణులు అంటున్నారు. అయితే రాజకీయ నాయకుల అవసరాన్నే వ్యభిచార ముఠాలు సొమ్ము చేసుకోవడానికి ప్రణాళికలు రచించినట్లుగా పలువురు నేర రంగ విశ్లేషకులు చెబుతున్నారు. వారి బలహీనతలను ఆసరా చేసుకొని బంగ్లా యువతులను దేశంలోకి తీసుకొచ్చి వ్యభిచారానికి వాడుతున్నట్లు పేర్కొంటున్నారు. ఇప్పుడు అది అంతర్జాతీయ స్థాయిలో విస్తరించడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ కూడా మానవ అక్రమ రవాణాకు వేదికవ్వడం నగర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీస్తుందని వాపోతున్నారు.

**★సనత్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో...** సనత్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని మోతినగర్ లో ఉన్న నజీర్ మంజిల్ లో నలుగురు బంగ్లాదేశీ యువతులు అక్రమంగా ఉన్నట్లు సనత్ నగర్ పోలీసులకు ఇటీవల సమాచారం అందగా, సమాచారం మేరకు వారు తనిఖీలు నిర్వహించగా నలుగురు యువతులు పట్టుబడ్డారు. వారిని పోలీసులు సురక్షిత ప్రాంతానికి తరలించారు. ప్రధాన నిందితులు అరజుల్ షేక్,కచి ముషరీఫ్ సర్దార్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల ఛాదర్ ఘాట్, ఖైరతాబాద్ పోలీసు స్టేషన్ల పరిధిలో కూడా 18 మంది బంగ్లాదేశీ యువతులను పోలీసు వర్గాలు అదుపులోకి తీసుకున్నారు. 2021,2022 సంవత్సరాల్లో కూడా పలువురు బంగ్లాదేశీ యువతులు వ్యభిచార కార్యకలాపాలు చేపడుతూ పట్టుబడిన సంఘటనలు నగరంలో వెలుగు చూశాయి.

# పార్క్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే

## పార్క్‌లో త్వరలోనే ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయిస్తా



వనస్థలిపురం,మేజర్న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బిఎన్‌రెడ్డినగర్ ఫేస్ - 3 కాలనీలో ఒక కోటి ఇరవై లక్షల రూపాయల వ్యయంతో హెచ్.ఎమ్.డి.ఎ ఆధ్వర్యంలో నిర్మించిన థీమ్ పార్క్‌ను ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి గురువారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాదాపు ఒక ఎకరం స్థలంలో అధ్భుతమైన థీమ్ పార్క్ నిర్మించడం జరిగిందని, ఇందులో అద్భుతమైన బుద్ధుడి విగ్రహం,యోగ చేసుకోవడానికి స్థలం, చిల్డ్రన్స్ పార్క్, వాకింగ్‌ట్రాక్, గార్డెన్ నిర్మించడం జరిగిందన్నారు. ఓపెన్.జిమ్‌ను కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. పార్క్ పనులు పూర్తి స్థాయిలో పూర్తయినా కూడా తమకు అందుబాటులోకి రాలేదని దీనిని ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని కాలనీ వాసులు కోరడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు మధు యాష్కి అధికారుల మీద ఒత్తిడి తెచ్చి కావాలని పార్క్ ప్రారంభోత్సవాన్ని వాయిదాలు వేస్తున్నారని సుధీర్‌రెడ్డి ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా కూడా అభివృద్ధి పనులు ఆపేది లేదని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతానన్నారు. త్వరలోనే పార్క్‌ను ప్రారంభించి వినియోగంలోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, నాయకులు అనిల్‌చౌదరి, సుమన్‌గౌడ్, ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్, మునగాల రాఘవేంద్రరావు, మనోజ్‌కుమార్, పి. కృష్ణ, సూర్యనాయక్, కాలనీల వాసులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులను చేపట్టాలి : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : నాణ్యత ప్రమాణాలతో అభివృాఎద్ధి పనులను చేపట్టాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నేతాజీ నగర్ లో రూ.20 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గురువారం అధికారులు,స్థానిక కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అభివృాఎద్ధి పనులను చేపట్టాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలతో సకాలంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలనీ అధికారులకు సూచించారు. డివిజన్ లో ప్రణాళిక బద్ధంగా అభివృాఎద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భేరీ రామచందర్ యాదవ్,ఉపాధ్యక్షులు రాయుడు,సీనియర్ నాయకురాలు రాజేశ్వరమ్మ,జయ రెడ్డి,సీనియర్ నాయకులు రవి నాయక్,తిరుపతి, సంతోష్, శ్రీనివాస్,చారి,దశరథ్ నాయక్, గణేష్ నాయక



్,నరసింహ యాదవ్, బాలరాజు సాగర్, శ్రీను,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, నేతాజీ నగర్ కాలనీ వాసులు,స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో.....

## పూరీ తీరాన ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

### సైకత శిల్పంతో అభిమానాన్ని చాటుకున్న రవీందర్ యాదవ్




హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : పూరీలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలను శేరిలింగంపల్లికి చెందిన భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఘనంగా నిర్వహించారు. పూరీ తీరాన ఎమ్మెల్సీ కవిత సైకత శిల్పాన్ని ఏర్పాటు చేశారు. జన్మదినం సందర్భంగా ఒడిశా కళాకారుల నృాఎత్యాలు ఆకట్టుకున్నాయి. పూరీ సముద్రం చెంద రూపుదిద్దిన సైకత శిల్పం చూపరులను ఆకట్టుకుంటుంది. సైకత శిల్పంలో కవిత ది ఫేస్ బిహైండ్ బతుకమ్మ గ్లోబల్ రీచ్ అని అందులో పేర్కొన్నారు. అచ్చం ఎమ్మెల్సీ కవితలా రూపుదిద్దిన సైకత శిల్పం చెంత కళాకారులతో కలిసి భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఎమ్మెల్సీ కవిత బర్త్ డే వేడుకలను జరుపుకున్నారు. కళాకారులతో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ కవితకు జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. పలువురు కళాకారులకు నూతన వస్త్రాలను అందజేశారు. వారితో




కలిసి శుభాకాంక్షలను తెలుపుతూ వీడియోను రూపొందించారు . డ్రోన్ తో సైకత శిల్పాన్ని, కళాకారుల నృాఎత్యాలను చిత్రీకరించారు. బర్త్ డే సందర్భంగా ఎమ్మెల్సీ కవితపై ఉన్న అభిమానాన్ని రవీందర్ యాదవ్ చాటుకున్నారు. హైదరాబాద్ లోనూ పలు చోట్ల బర్త్ డే వేడుకలను రవీందర్ యాదవ్ అనుచరులు నిర్వహించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మలి దశలో కీలక పాత్ర పోషించారని వెల్లడించారు. తెలంగాణ బతుకమ్మను, సంస్కృాఎతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి ఎమ్మెల్సీ కవిత అని స్పష్టం చేశారు. నాడు ఎంపీగా, నేడు ఎమ్మెల్సీగా రాష్ట్రం అభివృాఎద్ధి కోసం, ప్రజా సేవ కోసం నిరంతరం తపిస్తారన్నారు. ఆపద వస్తే ముందుండే వ్యక్తి ఎమ్మెల్సీ కవిత అని రవీందర్ యాదవ్ అన్నారు. కేసీఆర్ అడుగు జాడలో నడుస్తూ తండ్రికి తగ్గ తనయగా రాణిస్తున్నారని స్పష్టం చేశారు.

### అమ్మగా, అమ్మాయిగా...

## సమాజంలో మహిళల పాత్ర అమోఘం



- కొనియాడిన వక్తలు
- మధురానగర్‌లో ఘనంగా మహిళా దినోత్సవ ముగింపు వేడుకలు

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: సమాజంలో మహిళల పాత్ర అమోఘమని, అమ్మగా, అమ్మాయిగా... వారు నిర్వహించే పాత్ర ఎనలేనిదని పలువురు వక్తలు కొనియాడారు. వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో కాలనీ సంక్షేమ సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా ముగిశాయి. కాలనీ సామాజిక భవనం శ్రీ సాగి రామకృష్ణం రాజు కమ్యూనిటీ హాలులో జరిగిన ఈ వేడుకలకు డివిజన్ కార్పొరేటర్ దేదీప్యరావు ఆత్మీయ అతిథిగా, జీహెచ్ఎంసీ డీఈఈ జి.కవిత విశిష్ట అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా "నారీశక్తి" పై కొంతమంది మహిళలు తమ అభిప్రాయాలను తెలియజేశారు. సంక్షేమ సమితి కోశాధికారి కె.సుగుణ కార్యక్రమ వివరాలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ దేదీప్యరావు మాట్లాడుతూ తానుకూడా మధురానగర్ కాలనీ వాసినని, తాను కార్పొరేటర్‌గా గత 5 సంవత్సరాలుగా కాలనీతోపాటు డివిజన్ పరిధిలో ఎమ్మెల్యే సహకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానన్నారు. తాను ఒక కార్పొరేటర్‌గా కాక, మధురానగర్ కాలనీ ఆడపడుచుగా ఇక్కడ అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటూ వస్తున్నానన్నారు. ముఖ్యంగా మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా సంక్షేమ సమితి మహిళా విభాగం వారు పారిశుధ్య మహిళా కార్మికులను, మధురానగర్‌లో చెత్త సేకరించే ఆటోలపై పనిచేసే మహిళలతోపాటు మధురానగర్‌లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న మహిళలకు సముచిత స్థానం కల్పిస్తూ వారందరినీ సన్మానించడం అభినందనీయమని, ఒక మహిళా కార్పొరేటర్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషదాయకమని పేర్కొన్నారు. విశిష్ట అతిథి జి.కవిత మాట్లాడుతూ ఇక్కడ తన తొమ్మిది నెలల పదవీ కాలంలో వీధి దీపాలు అందుబాటులో లేక కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నామని, గత నెల రోజులుగా వీధి దీపాలు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. కాగా, మధురానగర్ సంక్షేమ సమితి మహిళా విభాగం వారు తనను ఈ మహిళా దినోత్సవ వేడుకలకు ఆహ్వానించడం చాలా ఆనందం కలిగించిందన్నారు. అదేవిధంగా మహిళా కార్మికులకు నిర్వాహకులు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షణీయమని తెలిపారు. సన్మానం గ్రహీతలు జీహెచ్ఎంసీ మహిళా కార్మికులు కావడం తమకు చాలా సంతోషం కలిగించిందని ఆమె వివరించారు. తదుపరి ఈ వేడుకల సందర్భంగా ఇటీవల వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా 'మగువా, ఓ మగువా'...అనే పాటపై నిర్వహించిన నృత్య రూపకం సభికులను ఎంతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కార్పొరేటర్ దేదీప్య కార్యక్రమానికి హాజరైన మహిళలందరికీ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా అమ్మగా, అమ్మాయిగా...అనే పాటను దృశ్య రూపంలో అమల, రాధ, వారి స్నేహితులు ఎంతో చక్కగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమం వీక్షకులను ఎంతో అలరించింది. కార్యక్రమంలో నిర్వాహకులు సుమారు 30 మంది మహిళా కార్మికులను ఘనంగా సన్మానించడం పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## చేనేత కళాకారులకు అండగా ప్రభుత్వం

**మొదటి పేజి తరువాయి** :దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారులు వారి ఉత్పత్తులను సుమారు 70 స్టాల్స్ లో ఏర్పాటుచేశామని సిల్క్ ఇండియా సీఈఓ వినయ్ కుమర్ తెలిపారు. ఉగాదితో పాటు పలు శుభకార్యాలకు అనువుగా పోచంపల్లి, మదనపల్లి, గద్వాల, వెంకటగిరి, చెందేరి, ఇక్కత్, నానాయన్ పేట, బెనారస్, కొలకతాతో పాటు పలు నగరాలకు చెందిన విభిన్నమైన. అరుదైన చీరలను స్టాల్స్ ఏర్పాటుచేశామని, ఈనెల 16 వరకూ ఈ ఎగ్జిబిషన్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందన్నారు.

## అక్రమ బంగ్లాదేశీల వెనుక రాజకీయ కోణం?

మొదటిపేజీ తరువాయి...

**★నకిలీవి అందుకుంటున్నది విదేశీ చొరబాటుదారులేనా?★**

భారతీయులకు ఈ దేశ చట్టాలకు అనుగుణంగా ధ్రువపత్రాలు,కార్డులను జారీ చేస్తారు. వాటిని పొందడంలో వారికి పెద్దగా ఇబ్బందులు ఉండవనే చెప్పుకోవాలి. అయితే జిహెచ్ఎంసీ పరిధిలో నకిలీ జనన,మరణ ధ్రువీకరణ పత్రాల కుంభకోణం బయటపడటం 2024లో సంచలనం రేకెత్తించింది. అంతేకాకుండా కేవలం రూ.1,500లతో గంటలోనే ఓటరు ఐడీను ఓ ఆన్లైన్ సెంటర్ నిర్వాహకుడు చేసివ్వడం పోలీసు శాఖను ఆశ్చర్యానికి గురి చేసింది. నకిలీ ఓటర్ ఐడీలే కాకుండా ఆధార్ కార్డులను కూడా తయారు చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. అయితే ఇప్పుడు బంగ్లాదేశీలకు నకిలీ ఆధార్,ఓటర్ ఐడీల వెనుక కూడా క్షేత్ర స్థాయి సిబ్బంది,ఆన్లైన్ ఈ గవర్నెన్స్ సెంటర్ల ప్రమేయం ఉండి ఉంటుందనే అనుమానాలను బలపరుస్తున్నాయి. క్రింది స్థాయిలో జరగడం,అధికారులు పెద్దగా పట్టించుకోక పోవడం వల్ల మానక అక్రమ రవాణా ముఠాలకు ఇది కలిసే వచ్చే అంశంగా ఉందని పలువురు సందేహాలు వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా సూక్ష్మ స్థాయిలో దర్యాప్తు చేపట్టి అక్రమ చొరబాటుదారులను పంపించడానికి ఎన్ఆర్సీ అమలు చేయాలనే డిమాండ్లు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. లేదంటే భవిష్యత్తులో వారి వల్ల అల్లకల్లోల పరిస్థితులు నెలకొనవచ్చునే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## శేరిలింగంపల్లి ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృాఎత్వానికి ప్రతీకగా నిలిచే హోలీ రంగుల పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. సహజ సిద్ధమైన రంగులతో సాంప్రదాయ పద్ధతులతో రంగుల పండుగను సంతోషంగా జరుపుకో వాలన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సమైక్యతను చాటిచెప్పే ఈ పండుగ దేశమంతటా కొత్త మార్పునకు శ్రీకారం చుడుతుందని ఎమ్మెల్యే గాంధీ అన్నారు .

## కాంగ్రెస్ పాలనలో కల్లుగీతా కార్మికుల సంక్షేమానికి పెద్దపీట

-కాసుల మహేష్ గౌడ్



### ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్ష్యులు, మంత్రులకు కృతజ్ఞతలు

ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. టూరిజం శాఖ ఆధీనంలో ఉన్న నీరా కేఫ్‌ను కల్లుగీతా సహకార సంఘంకు కేటాయించడంపై తెలంగాణ కల్లుగీతా వృత్తిదారుల సంఘం కార్యదర్శి కాసుల మహేష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం తన కార్యాలయంలో మహేష్ మాట్లాడుతూ పీసీసీ అధ్యక్ష్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అలాగే రాష్ట్ర రవాణా,బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కృషి ఫలితంగా పెద్ద మనస్సుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం, ఆ దిశగా వెంటనే అడుగులు వేయడంతో నేడు నీరా కేఫ్‌లు గౌడ్ కులస్తుల ఆధీనంలోకి రావడానికి మార్గం లభించింది. టూరిజం శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసిన మేరకు నేటి నుండి నీరా కేఫ్‌ల నిర్వాహన బాధ్యత కల్లుగీతా సహకార సంఘంకు అప్పుజెప్పడంపై మహేష్ సంతోషం వ్యక్తం చేస్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్ష్యులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు

# ఉస్మానియా ఆసుపత్రిలో ఘనంగా ప్రపంచ కిడ్నీ దినోత్సవ వేడుకలు




## కిడ్నీ వ్యాధిపట్ల ప్రత్యేక అవగాహన కార్యక్రమం




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆవుట్ పేషంట్ విభాగం ప్రాంగణంవద్ద ప్రత్యేకంగా కిడ్నీ వ్యాధిపై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రికి చెందిన పలువురు ఆర్.ఎం.ఓ.లు,హెచ్.ఓ.డి.ప్రొఫెసర్లు, వైద్య నిపుణులు,డాక్టర్లు,నర్సులు,ఎం.బి.బి.ఎస్. స్టూడెంట్లు పాల్గొన్నారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధి పెద్ద ప్రమాదకరంకాదని, ఈ వ్యాధి సోకకండ ఉండేందుకు,కొన్ని నియమాలు పాటించాలని,బి.సి.షుగర్లాంటినికూడ కంట్రోల్ చేసేందుకు విటమిన్లు ఉన్న ఆహార పదార్ధాలను స్వీకరించాలని,సరియైన సమయంలో నిద్రపోవాలని,తాజా కూరగాయాలు,పండ్లతోపాటు మంచినీళ్ళనుకూడా బాగుగా తాగాలన్నారు. ఉస్మానియా ఆసుపత్రిలో ప్రతి నెల 3500వరకు డయాలసిస్ చేస్తున్నామని,మరో 800 మంది రోగులకు కిడ్నీ ట్రాన్స్ప్లాంటేషన్ చే సి,వారిని కిడ్నీ ఫెలూర్ సమస్యనుంచి కాపాడడం జరిగిందన్నారు.

# ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా గ్లేనీ గల్స్ అవేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 5 కే వాకథాన్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా ఎల్బీ నగర్లోని గ్లెనీగల్స్ అవేర్ హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ కరుణ్కర్ రెడ్డి పర్యవేక్షణలో 5%ఎ% వాకథాన్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి లింగోజిగూడ కార్పొరేటర్ దర్పెల్లి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యూరాలజీ డాక్టర్ నవీన్ పూల, నెఫ్రాలజీ డాక్టర్ ప్రభుచరణ్ మరియు గ్లెనీగల్స్ అవేర్ హాస్పిటల్ కన్సల్టెంట్ వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, కిడ్నీ వ్యాధులు రోజురోజుకూ పెరుగుతున్నాయని, తద్వారా వచ్చే మరిన్ని సమస్యలను నివారించడానికి ముందస్తుగా గుర్తించడం ముఖ్యమని వైద్యులు తెలిపారు. గ్లెనీగల్స్ అవేర్ హాస్పిటల్ రూ.999/- కే కిడ్నీ హెల్త్ ప్యాకేజీని ప్రవేశపెట్టింది. డయాబెటిస్, బిపి, కాలేయ వ్యాధులు మరియు 40 ఏళ్లు పైబడిన వారు ఈ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

# బట్టల దుకాణంలో రూ.70లక్షలను మోసం చేసిన నిందితుడిని అరెస్టు చేసిన చార్మినార్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః బట్టల దుకాణంలో క్యాషియర్ కమ్ బిల్లింగ్ ఆపరేటర్గా పనిచేస్తున్న వ్యక్తి ఏకంగా బట్టల దుకాణానికే రూ. 70లక్షల మేరకు డబ్బులను మోసం ఓ నిందితుడిని చార్మినార్ పోలీసులు అరెస్టుచేసి,రిమాండ్కు తరలించినట్లు సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా తెలిపారు. ఈమేరకు బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె నిందితుడికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. చార్మినార్ రికాబ్గంజ్ ప్రాంతంలో మెస్సర్స్ రాజ్యలక్ష్మి టెక్స్టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ దుకాణంలో మంగళ్హాట్లోని సీతారాంపేట్ ప్రాంతానికి చెందిన రామ్ స్వరూప్ (22),క్యాషియర్ కమ్ బిల్లింగ్ ఆపరేటర్గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇతను రాజస్తాన్కు చెందిన మోహన్ రామ్తోకల్సి బట్టల దుకాణంకు సంబంధించిన సుమారు 70లక్షల డబ్బులను పక్కదారిపట్టించి పరారయ్యాడు. బిల్లులను పరిశీలించిన ,షాప్ డైరెక్టర్ జైరామ్ దేవసీ తమ బట్టల దుకాణానికి సంబంధించి 70లక్షల లెక్కల్లో తేడాలు రావడంతో, వెంటనే రామ్ స్వరూప్మీద చార్మినార్ పోలీస్ స్టేషన్లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును అందుకున్న తమ పోలీసులు రంగంలోకి దిగి, నిందితుడు రామ్ స్వరూప్ను అదుపులోకి తీసుకుని విచారించిన బట్టల దుకాణంకు సంబంధించిన 70లక్షల డబ్బులు ఫ్రాడ్ అయిన విషయాన్ని ఒప్పుకోవడంతో, పోలీసులు అతన్ని అరెస్టుచేసి, రిమాండ్కు తరలించినట్లు డి.సి.పి. తెలిపారు. ఫ్రాడ్ చేసిన డబ్బులతో నిందితుడు ఓ స్టార్ మార్క్ పిస్టోల్ను,ఐదు రౌండ్ల గుండ్లు,రూ.40వేల ఐ-ఫోన్నుకూడా కొనుగోలు చేసినట్లు డి.సి.పి. తెలిపారు. నిందితుడికి సహకరించిన మోహన్ రామ్ పరారీలో ఉన్నట్లు డి.సి.పి.తెలిపారు. ఈ కేసును ఏ.సి.పి.పి.చంద్రశేఖర్,ఇన్స్పెక్టర్ కె. చంద్రశేఖర్,ఎస్.ఐ.కె.ఉదయ్తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు సైబర్ నేరాలు, మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఏసిపి జైపాల్ రెడ్డి




సీతాఫలమండి, మేజర్ న్యూస్: ప్రజలు సైబర్ నేరాల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చిలకలగూడా డివిజన్ ఏసీపీ జైపాల్రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మధురానగర్ కాలనీలోని జీహెచ్ఎంసి కమ్యూనిటీ హాల్లో జరిగిన సమావేశంలో ప్రసంగించారు. సెల్ ఫోన్లకు వివిధ సందేశాలు పంపుతూ ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారని, దాని ద్వారా అమాయకులు మోసపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే 100 కి కాల్ చేయాలని కోరారు. అంతకు ముందు వారాసిగూడా ఇంచార్జి ఎస్హెచ్ఓ రమేష్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న వివిధ సైబర్ నేరాల వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ కాలనీ అధ్యక్షులు బ్రహ్మచారి, ప్రవీణ్ రెడ్డి, డాక్టర్ సంజీవరెడ్డి, రెసిడె న్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫెడరేషన్ సభ్యురాలు శ్రీలత, విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం నగర్ అధ్యక్షులు అశోక్ చారి, బీఆర్ఎస్ నాయకులు శైలందర్, మిట్టపల్లి జగ్గయ్య, కృష్ణ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, సినీ నిర్మాత బలగం జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

# కోఠిలోని ఈ.ఎన్.టి. ఆసుపత్రిలో ఖాళీగాఉన్న ఫార్మసిస్ట్-రేడియాగ్రాఫర్ పోస్టులను భర్తీ చేయాలి



అబిడ్స్జోన్ ఇన్ఛార్జీ,మేజర్న్యూస్ఃకోఠిలోని ప్రభుత్వ ఈ.ఎన్.టి. ఆసుపత్రిలో ఖాళీగానున్న ఫార్మసిస్ట్,రేడియోగ్రాఫర పోస్టులను భర్తీ చేయాలని,అలా కాని పక్షంలో డిఫ్యూటేషన్మీద ఖాళీలను భర్తీ చేయాలంటూ గురువారం టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.హుస్సేనీల ఆధ్వర్యంలో డి.ఎం.ఈ.నికల్సి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈఅందుకు డి.ఎం.ఈ. స్పందించి, ఇక్కడి సమస్యను పరిష్కరిస్తామని తగిన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ.ఎన్.టి. యూనిట్ నాయకులు తూంకుంట రాజు తదితరులు పాల్గొన్నారు.

# సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃఅంతర్జాతీయ మహిళా దినోత్సవాలను పురస్కరించుకుని బంజారాహిల్స్లోని తాజ్ దక్కన్ హోటల్లో సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నేబోయిన దుర్గా మాదవి యాదవ్ను ప్రత్యేకంగా మహిళా పురస్కార్-2025ను బహుకరించారు. టి.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణాయాదవ్ అదేవిధంగా ఎం.రేణుక యాదవ్,డా. జి. ప్రణీత,ప్రిన్స్ రన్ ఆఫ్ యార్ ఖాన్ నిజాం వారసులు,సినీనటుడు సుమన్,పూనం సినీమా హిరోయిన్ పవన్కుమార్,లక్ష్మి,శ్యామల కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ వారిచే ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




వనస్థలిపురం,మేజర్న్యూస్ఃమదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న సతీమణి అనసూయమ్మ హాజరై నేటి సమాజంలో అన్ని రంగాలలో రాణిస్తున్న మహిళలు మరింత ఉత్సాహంతో పురుషులతో సమానంగా రాణించాలని సూచించారు. కుటుంబాన్ని చక్కదిద్ది శభాష్ అనిపించుకుంటున్న మహిళ దేశాన్ని చక్కదిద్దే నాయకురాళ్లుగా మరింత ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. ఆత్మీయ అతిధిగా కార్యక్రమంలో పాల్గొన్నలోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఏ. మంజులారెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతితోనే దేశం పురోభివృద్ధి సాదిస్తుందన్నారు. మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుంటు మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మరింత రాణించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక సేవకులు చేపూరి శంకర్ మాట్లాడుతూ ఓపిక, సహనం అన్ని సమకూర్చుకొని కొండంత బరువును మోసే మహిళలను గౌరవించుకోవడం, పూజించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించాల్సిన అవసరం ఉందని, కని పెంచి సృష్టికి మూలమైన అమ్మలను చివరి దశలో పిల్లలుగా భావించి వారిని అనాధాశ్రమాలలో కాకుండా మన పిల్లలుగా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జె సిద్దార్ధకుమార్, సుజాత రామక్రిష్ణ, నాగమణిరెడ్డి, పద్మ, మేరీ, వాణి, చేపూరి సునీత, మంజుల, శిరీష, లలిత, యాదమ్మ, కృష్ణకుమారి, అలివేలు, యోగిత, సత్య, రణి, ఎస్. వరలక్ష్మి, ప్రసన్న, రవణమ్మ, మౌనిక, మోకావంశీ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE: MEDCHAL MALKAJGIRI AT:: MALKAJGIRI.
O.S.NO. 116 of 2025.
Between:
KUPPU POOSWAMY JANARDHAN,
And 3 others ... PLAINTIFFS.
AND
The Tahsildar Kapra Mandal and another ...DEFENDANTS.
TO:
All concerned. DEFENDANTS No. 2
NOTICE
PLEASE TAKE NOTICE that the above said suit is filed by the Plaintiffs for declaration of legal heirs of Late. Kuppu Ponnu Swamy and Kuppu Ponnu Swamy died on 1-1-2010 In respect of schedule property. The Hon'ble court Posted the matter on 08-04-2025. If anybody is having any objections they may do so by appearing before the Hon'ble court on 8-4-2025 at 10-30 AM either in person or through an Advocate, failing which the matter will be decided as per law.
SCHEDULE-A PROPERTY
All that the part and parcel of the property of the Plot No:38, admeasuring: 300 Sq. Yards of equivalent to 249 Sq. Mtrs, from the sanctioned layout in Sy. No: 651, Situated at Vampuguda Village, Kapra Gram Panchayat, Vallabhnagar Tq., Ranga Reddy District, now after bifurcation of the Telangana State comes to Medchal Malkajgiri District.TG. and bounded by: North: Plot No:37. South: 30' Wide Road, East: Plot No:35 West:Plot No:39.
// BY ORDER OF THE COURT //
A.VENKATESHWARLU ADVOCATES,
Counsel for the Plaintiffs J-Block,
No:101, Ramgopalpet,
Secunderabad.TS.
Cell No:8978248534

# ఆమ్ ఆద్మీ పార్టీ వాలంటీర్లు అరెస్టులకు లొంగరు

## ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆగ్రహం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఆమ్ ఆద్మీ పార్టీ వాలంటీర్ల మనోబలాన్ని దెబ్బ తీయడానికి మంచిర్యాల లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులతో కుమ్మక్కై తప్పుడు కేసులు బానాయించి ప్రజా గొంతుక అయిన నహీం పాషా, రాజేందర్ లను అరెస్టు చేసి రిమాండుకు తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆప్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆగ్రహించారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ..గతం లోనే ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుల మీద పెడుతున్న అక్రమ కేసులు, నిరంతర దాడుల పై డిజిపి ఇతర పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గుండాలు దాడులు చేస్తున్నా మా పార్టీ కార్యకర్తలు ప్రజలకు మరింత చేరువ అవుతున్నారు. అధికారులను ప్రశ్నించడం, ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తూ అధికారులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలను ఆపాలనే కక్షపూరిత ఉద్దేశంతో మా పార్టీ కార్యకర్తల మీద అసత్య, అక్రమ కేసులు బనాయించడం జరుగుతుందనీ చెప్పారు. ఈ కుట్రలో భాగంగా జిల్లా పార్టీ నాయకులు నయీమ్ భాష, రాజేందర్ మరియు నాగేందర్ ను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఇలాంటి అక్రమ అరెస్టులతో తమ పార్టీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తూ కార్యక్రమాలని ఆపాలని స్థానిక ఎమ్మెల్యే మద్దతుతో పోలీసు వారు కుట్రలకు తెర లేపారని అన్నారు. ఇలాంటి అక్రమ అరెస్టులతో ఆమ్ ఆద్మీ పార్టీ ని అడ్డుకోలేరని హెచ్చరించారు.ఇలాంటి సమయంలో పార్టీ కార్యకర్తలందరూ ఐకమత్యంగా ఉండి వీటిని ధైర్యంగా ఎదుర్కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరింత ఉత్సాహంతో పార్టీ కార్యక్రమాలు చేపట్టాలని పిలువునిచ్చారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## డీసీ రాజుకు... బీజేపీ నాయకుల వినతి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీల లో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం బీజేపీ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి సర్కిల్ ఉపకమిషనర్ జి.రాజును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...సాయినగర్, ఆనంద్ బాగ్ చౌరస్తాలలో రోడ్డు విస్తరణ చేపట్టి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరా రు. కాలనీలలో పారిశుధ్య పనులు మరింత మెరుగు పరచాలని, అవసరమైతే ఈ విభా గంలో అదనపు సిబ్బందిని నియమించాలని సూచించారు. వాజ్పేయినగర్లో దీర్ఘకాలం గా పెండింగ్లో ఉన్న ఆర్ యుబీ ప్రాజెక్ట్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు. మల్కాజిగిరిలోని మసీదులు,చర్చిలు తదితర ప్రార్థనా స్థలాలు నిబంధనలు, చట్టాలకు అనుగుణంగా నిర్మించారో లేదో నిర్ధారించా లని బీజేపీ నాయకులు కోరారు. ఈ కార్య క్రమంలో మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి.శ్రవణ్, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కంటెస్టెడ్



కార్పొరేటర్, బక్క నాగరాజు, సీని యర్ నాయకులు ప్రియతం రామకృష్ణ, గోపు రమణారెడ్డి, చింతకుంట విఠోభా, బాలచం దర్, దాసన్ జీ, నవీన్, వరలక్ష్మి, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# హోలీ వేడుకల పరిమితులపై నగర పోలీస్ కమిషనర్‌కు వినతి

## ★ హోలీ పరిమితుల సముచిత అమలును కోరుతున్న హైదరాబాద్ సెంట్రల్ బీజేపీ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హైదరాబాద్ సెంట్రల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి నేతృత్వంలో హోలీ వేడుకలపై పోలీస్ విభాగం విధించిన పరిమితులపై ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ .. ఆనంద్ కు గురువారం వినతి పత్రం సమర్పించారు. వినతిపత్రంలో, అన్ని మతపరమైన పండుగలకు సమానంగా నియమాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ పట్టణ భద్రతను కాపాడటంలో హైదరాబాద్ పోలీసుల పాత్రను గౌరవిస్తూ, హోలీ, ఆనందం మరియు సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన పండుగ కాబట్టి, ప్రజల పాల్గొనడం మరియు సంబరాలను అనవసరంగా పరిమితం చేయకూడదని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో, బీజేపీ పోలీసులు తీసుకోవలసిన చర్యలుగా పేర్కొన్నవి.. అన్ని మతపరమైన పండుగలకు సమానమైన నియమాల అమలు, మతసామరస్యం కాపాడబడుతుంది.సాంస్కృతిక సంప్రదాయాలను పరిరక్షించడం, నిర్దిష్ట ప్రాంతాలలో హోలీ వేడుకలను ఆటంకం లేకుండా నిర్వహించడానికి అనుమతించడం. సముదాయ ప్రతినిధులతో చర్చలు జరిపి, పాలసీల అమలు క్రమాన్ని మరింత సులభతరం చేయడం.హైదరాబాద్ సెంట్రల్ బీజేపీ పోలీసు శాఖ న్యాయసమ్మతమైన మరియు సమానత్వ వాద విధానాన్ని నమ్ముతూ, హోలీ పండుగ ఆత్మను కాపాడుతూ, ప్రజా భద్రతను సమకూర్చే విధంగా అనుకూల నిర్ణయం తీసుకోవాలని ఆశిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో డా. ఎన్. గౌతమ్ రావు, ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్,ప్రేమ కుమార్ గంగా రాజు,పవన్ అంతా,లక్ష్మి స్వరూప గౌడ, రాహుల్ చంద్ర, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదుకు తక్షణమే పరిష్కారం చూపిన రామన్ గౌడ్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సంజయ్ గాంధీ నగర్ బస్తీలో తాగునీటిలో మురుగునీరు కలిసి వస్తుందని ఫిర్యాదు అందిన వెంటనే కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ సమస్యకు పరిష్కారం చూపించారు. బస్తీ నాయకుడు దయానంద్ కార్పొరేటర్ ఆఫీస్ కి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. విషయాన్ని తెలుసుకున్న హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి గౌడ్, సీనియర్ నాయకులు రామన్ గౌడును సంఘటనా స్థలానికి పంపించారు. పరిస్థితి నీ ప్రత్యక్షంగా పరిశీలించిన రామన్ గౌడ్ జలమండలి డీజీఎం కృష్ణ ,శానిటేషన్ ఇన్స్పెక్టర్ సుబ్బయ్యను పిలిపించి సమస్యను వివరించారు. తక్షణమే కలుషిత నీటి కి గల కారణం లో ప్రెజర్ వాటర్ అని, వెంటనే సమస్యను పరిష్కరించి స్వచ్ఛమైన నీటిని అందించారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు



## కాలనీలలో అభివృద్ధి పనులకు రూ కోటి నిధులు మంజూరు

### కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్

### –ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ :మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చొరవ, సంపూర్ణ సహకారంతో గౌతంనగర్ డివి జన్ లోని పలు కాలనీలలో అభివృద్ధి పనులకు 1 కోటి రూపా యల నిధులు మంజూరైనాయని కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ వెల్లడించారు ఈ మేరకు గురువారం ఆమె, ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయం లో కలిసి కృతజ్ఞతలు తెలి పారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..నిధులు లేక గౌతంనగర్ లో పలు కాలనీలలో మౌలిక వసతులు పెండింగ్ లో పడ్డాయని వాపోయారు. ఈ సమసను తాను మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళగా, ఆయన వెంటనే స్పందించి జీహెచ్ఎంసి కమిషనర్ ను కలిసి గౌతంనగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో మౌలిక వసతుల కల్పన కు 1 కోటి రూపాయలు నిధులు మంజూరు చేయాలని కోరిన ట్లు తెలిపారు.ఎమ్మెల్యే కృషి, ప్రత్యేక శ్రద్ధ కారణంగా రూ 1 కోటి నిధులు మంజూరు కావడం పట్ల కార్పొరేటర్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, నర్సింగ్ రావు, కిట్టు, మర్రి శీను తదితరు లు పాల్గొన్నారు.

# దివ్యాంగుడికి 'వీల్ చైర్' వితరణ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరికి చెందిన 'సురభి వారధి ఫౌండేషన్' సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఓ దివ్యాంగు డికి వీల్ చైర్ ను బహుకరించారు. ఈ సంద ర్భంగా ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎంబీఆర్ కా వే ం శ్ వ ం రా వ్ ు మాట్లాడుతూ..నగరానికి చెందిన 'స్పర్శ' ఆసుపత్రి వారు అందచేసిన ఆర్థిక సహకారంతో ఫ్లోర్ వాకర్ కు వీల్ చైర్ ను పంపిణీ చేశామన్నారు.

## బాటసారుల కోసం చలివేంద్రాల ఏర్పాటు

### –కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి



అమీర్ పేట,మేజర్ న్యూస్:బాటసారుల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని సనత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి అన్నారు. డివిజనులోని వెల్ఫేర్ సెంటర్ లైబ్రరీ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎండలు మండుతున్నప్పుడు దాహం ఎక్కువగా వేస్తుందన్నారు.చాలా మంది బాటసారులు నీటి కోసం చూస్తారన్నారు.అందుకే వారితోపాటు స్థానిక చిరువ్యాపారులు,మార్కెటింగ్ ఉద్యోగుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు.దాని కంటే ముందు గ్రౌండ్ పరిసరాలను శుభ్రం చేసిన జిహెచ్ఎంసీ సిబ్బందిని అభినందించారు.ఎండా కాలం వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంఓహెచ్ చంద్రశేఖర్ రెడ్డి, జిహెచ్ఎంసి సిబ్బంది అరవింద్,వెంకటేశ్, బిఆర్ఎస్ సనత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఖలీల్ బేగ్,ఫాజిల్, కేబుల్ టీవీ హనుమంత రావు,వెంకట్, పవన్,రాజశేఖర్, సత్యనారాయణ యాదవ్,ముచ్చర్ల శంకర్, విజయ్ కుమార్,లైబ్రరీయన్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు

# మహిళా అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి : కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మహిళా సాధికారతకు, వారి ఆర్థిక అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అవిరళ కృషి చేస్తుందని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ అన్నారు. గురువారం పివిఎన్ కాలనీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రశాంత్ నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుక కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశా లు, సమాన వేతనాలు, హక్కులు ఉండాలన్న లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవా న్ని ప్రతి యేటా జరుపుకుంటున్నామన్నారు. మహిళల కష్టానికి తగిన ఫలితం ఉండాలన్న దే కాంగ్రెస్ సర్కార్ సంకల్పమని తెలిపారు. మహిళల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభు త్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ఇంది రా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి పెద్ద ఎత్తున పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళలు ఆర్థికం గా బలోపేతం చెందే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం మహిళ లకు అన్ని రంగాల్లో ప్రాధాన్యతనిస్తుందన్నా రు. పెట్రోల్ పంప్ లు, ఆర్టీసీ అద్దె బస్సులను మహిళా సంఘాలకు కేటాయిస్తుందని చెప్పా రు. స్వయం కృషితో ఆర్థికంగా ఎదగాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి ఉద్దేశ్యమన్నారు. మహిళ తాను ఎదగడమే కాకుండా, మరో పది మంది కి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్ష అని కార్పొరేటర్ తెలిపారు. మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ రాజు మాట్లాడుతూ..నేడు మహిళలు అన్ని రంగాల్లో స్వతంత్రంగా, ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేస్తున్నారని తెలిపారు. వర్త మాన సమాజంలో మహిళలు ఎన్నో అవకా శాలను అందిపుచ్చుకుంటూ ఆర్థికంగా శక్తి వంతులవుతూ, ఆర్థిక స్వావలంబన సాధిస్తు న్నారని తెలిపారు. మల్కాజిగిరిలో మహిళా సమాఖ్య సభ్యులు చాలా చురుకుగా పని చేస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రభుత్వం ద్వారా అమలు చేసే పథకాలను వారికి అందేలా తగిన చర్యలు తీసుకుంటానన్నారు . ఈ సందర్భంగా సమాఖ్య మహిళా సభ్య లు అతిథుల్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లికార్జున్, ఏఎమ్ హెచ్ ఓ మంజుల, శానిటరీ సూపర్ వైజర్ శ్రీని వాస్, లక్ష్మీ, పివిఎన్ కాలనీ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మీ, కార్యదర్శి రీనా, మాధురి,వరలక్ష్మి, మాధవి, రిసోర్స్ పర్సన్ అఖిల,కాంగ్రెస్ సీనియర్ నాయకులు నోరి సత్య మూర్తి,ఉమేష్ సింగ్, బాబు, సత్య నారాయణ, సంపత్, బ్రహ్మయ్య, రాము, కృష్ణం రాజు, నరసింహారెడ్డి, రత్న భూషణ్, హరికిషన్, రామకృష్ణ, లక్ష్మీకవిత, రోజా రమణి, కిషోర్, రాహుల్ పాల్గొన్నారు.



# శ్రీహరిహర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయములో ఘనంగా విజయ శక్తి హోమం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలో డిఫెన్స్ కాలనీ నందు శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా మూడవ రోజు ఉదయం గణపతిపూజ, స్వస్తి పుణ్యాహవచనం, ప్రధాన దేవాలయ దేవతా మూర్తులను ప్రత్యేక అభిషేకములు, అలంకరణలు, శక్తిన్యస అమ్మయమందార పూర్వక నవావరణ మూల మంత్ర సంపుటీ కరణ విజయశక్తి హోమము మహాపూర్ణాహుతి, హారతి కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి గ ఆలయ చైర్మన్ వంగ చంద్రారెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ శ్రీ శ్రీ జగద్గురువులు శ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య భారతి మహాసంస్థాన పరిపాలిత వారి అనుగ్రహంతో, బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామశరన్ శర్మ గురుజీ (టివి.5) హిందూధర్మం జ్యోతిష్యులు, చాముండేశ్వరి గురుదత్తపీఠం వ్యవస్థాపకులు, మైసూర్ దత్తపీఠం ఆస్థాన విద్వాంసులు గారి ఆచార్యబ్రహ్మత్వంలో, శ్రీ రమణ గురుస్వామి పర్య వేక్షణలో పూజా కార్యక్రమాలు పర్యవేక్షణలో పూజా కార్య క్రమాలు ఘనంగా జరుగు తున్నాయి. శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి వారి దేవలయ



వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి మరియు దేవాలయ ధర్మకర్తల సమక్షంలో పెద్ద ఎత్తున బ్రహ్మోత్సవాలు నిర్వహింపబడుతున్నాయి.ఈ కార్యక్రమంలో ఆలయం డైరెక్టర్లు సద్ది సందీప్ రెడ్డి, లంకల రమేష్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, పోరెడ్డి రవీందర్ రెడ్డి, విజ్ఞేశ్వర్ రెడ్డి, మిరియాల అంజయ్య గుప్తా, హరీ కృష్ణ గుప్త, కొక్కొండ సూర్య ప్రకాష్ గుప్త, జగ్గిని శ్రీనివాస్ గుప్తా, నిర్మలేష్ గుప్తా, హరీష్ రెడ్డి, కొండూరు శ్రీనివాస్, బొడ్ల మల్లికార్జున్ గుప్తా, నరేందర్ రెడ్డి, మణిపాల్ రెడ్డి, కేశవ్ రెడ్డి, చీర సత్యనారాయణ, ఆకుల భిక్షపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి గొప్పది : గీతా మూర్తి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య , కనక రాజు తోట ప్రాంగణం లో భారతీయ మహిళా దినోత్సవం సమాఖ్య అధ్యక్షులు వెల్లాల రామ మోహన్ ఆధ్వర్యం లో సంరంభంగా జరిగాయి. ఉదయం నుండి ఆట పాటల తో మహిళలు అందరూ సందడి చేసారు. అటు తర్వాత సభా కార్యక్రమం సాగింది. ప్రముఖ ప్రవచన కర్త డాక్టర్ అనంత లక్ష్మి బీజేపీ తెలంగాణ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి గీతా మూర్తి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. డాక్టర్ అనంత లక్ష్మి గారు లలితా సహస్ర నామం సభ్యులార్పితతో కలిసి కీర్తన చేసారు. గీతా మూర్తి మాట్లాడుతూ రాముడు , శివుడు , కృష్ణుని వెనకాల శక్తి మహిళ లే ఉన్నట్టు అందరికీ తెలుసు. ఈ కలి యుగం లో కూడా మహిళా శక్తి దాగి ఉంది అని చెప్పారు. మగ వాళ్ళకు ఒక్కసారి వంట ఇల్లు అప్పగిస్తే వారు ఎంతో కష్ట పడతారు వంట ఇంటి పనులు చేయడం లో అంటూ అదే మహిళ చేసే పని విధానం వేరే గా ఉంటుంది. రాజకీయం లో మహిళలకు 50% రిజర్వేషన్ వల్ల ఇంకా మహిళా శక్తి దేశం కు ఉపయోగ పడుతుంది. ద్రౌపది ముర్ము గారు రాష్ట్ర పతి గా దేశ ఔన్నత్యాన్ని విదేశాలకు వెళ్ళినప్పుడు ఎంతో ఎత్తుగా తీసుకెళ్తున్నారు. పద్మశ్రీ బిరుదులు కూడా మహిళలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తూ ప్రోత్సాహం ఇస్తోంది. సునీత విలియమ్స్ అంతరిక్షం లో కి వెళ్ళి 8 మాసాలుగా భయ పడ కుండా ఉన్నారు అని గీతా మూర్తి ఆమెను మెచ్చుకున్నారు. సమాజం లో కూడా మహిళ లు మంచి పాత్ర పోషించాలని ఆమె సలహా ఇచ్చారు. సేవా సమాఖ్య కృష్ణ , సుధ మిగతా సభ్యుల సహకారం తో ఈ మహిళా దినోత్సవం అద్భుతంగా జరిగింది. డాక్టర్ అనంత లక్ష్మి మాట్లాడుతూ రాముడు అరణ్య వాసం కు బయలు దేరే టప్పుడు రాముడు సీత కు రావద్దు అని ఆ ప్రయాణం లో ముళ్ళు, రాళ్ళు, కొండలు ఉంటాయని అంటారు. అప్పుడు సీత్త ముళ్ల దారి ముందు నేను ఉంటాను అని రాముడికి చెబుతుంది. త్రేతా యుగం , ద్వాపర యుగంలో కూడా మహిళ లు గొప్ప పేరు సంపాదించారని దానికి ప్రత్యక్ష ఉదాహరణ సత్య భామ అని డాక్టర్ అనంత లక్ష్మి గారు పేర్కొన్నారు. చివర గా బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య డాక్టర్ అనంత లక్ష్మి గారిని, గీతా మూర్తి ని ఘనంగా సత్కరించింది.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

### టి. పిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:ముఖ్యమంత్రి సహాయ నిధి పొందడంద్వారా ఎంతో మంది పేదలు ఆర్థికంగా ఉపశమనం పొందుతున్నారని, ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న సామాన్యులకు వైద్య భారం తగ్గుతుందని టి. పిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ యంపి మధు యాష్కి గౌడ్ పేర్కొన్నారు. అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన వనస్థలిపురంనకు చెందిన భవిరిశెట్టి జ్యోతి ఆర్థిక ఇబ్బందుల రీత్యా వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మా యాదవ్ సహకారంతో మధు యాష్కి ని సంప్రదించంగా స్పందించిన ఆయన 60 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధిని మంజూరు చేయించారు. అట్టి చెక్కును గురువారం జ్యోతి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా యాష్కి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎపుడు పేదల పక్షమేనని, వారి సంక్షేమానికి కృషి చే స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మా యాదవ్, నరేష్, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# స్టాన్లీ లో మిన్నంటిన రంగుల హోలీ సంబరాలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో హోలీ పండుగను భక్తిశ్రద్ధలతో మరియు ఉత్సాహంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని రంగులతో సందడి చేశారు. గురువారం అబిడ్స్ చాపల్ రోడ్డు లోని కళాశాల ప్రాంగణం రంగుల మయంగా మారింది. అందరూ పరస్పరం రంగులు చల్లుకుని, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సత్యప్రసాద్ లంక మాట్లాడుతూ ... హోలీ పండుగ ప్రేమ, స్నేహం, సామరస్యానికి ప్రతీక అని చెప్పారు. ఈ పండుగను మన సంస్కృతికి తగ్గట్లుగా ఆనందంగా జరుపుకోవాలన్నారు.

ఈ సందర్భంగా నిర్వహించే హోలికా దహనం అనేది ఎల్లప్పుడూ చెడుపై మంచి విజయం సాధిస్తుందనేందుకు చిహ్నమని గుర్తు చేశారు. ఈ పండుగ మనుషుల మధ్య భేద భావాలు తొలగిపోవడానికి ఎంతగానో సహకరిస్తుందని తెలియజేశారు. ప్రమాదకరమైన రసాయనాలతో కాకుండా సహజ రంగులతో హోలీ వేడుకలను జరుపుకోవాలని విద్యార్థులను కోరారు. అలాగే, హోలీ పండుగకు గల విశిష్టతను వివరిస్తూ అధ్యాపకులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండెంట్ కే కృష్ణారావు , డైరెక్టర్స్ మరియు మేనేజ్మెంట్ సభ్యులు టి రాకేష్ రెడ్డి , ఆర్ ప్రదీప్ రెడ్డి , డీన్ ప్రొఫెసర్ ఏ వినయ్ బాబు , డైరెక్టర్ డా. వి అనురాధ , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ రమేష్ , వైస్ ప్రిన్సిపల్ డా. రమణ మూర్తి , అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మూసా పేట లోని పంచశీల స్కూల్ లో గురువారం హోలీ పండుగ సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు ఒక్కరిపై నొక్కరు కలర్స్ చల్లుకుని హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలి : బీఆర్ఎస్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వేసవి కాలం ఆరంభంలోనే మల్కాజిగిరి నియోజక వర్గం లో నీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, తాగునీటి కొరత ఏర్పడకుండా యుద్ధప్రాతి పదికన తగు చర్యలు తీసుకోవాలని బీఆర్ఎ స్ నాయకులు కోరారు. ఈ మేరకు మల్కాజి గిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి ఆదేశాలు మేరకు గురువారం బీఆర్ఎస్ నాయకులు సైనిక్ పురి జలమండలి కార్యాలయానికి వెళ్ళి జిఎం సునీల్ కుమార్ ను కలిసి వినతి పత్రం సమర్పిం చారు. డివిజన్ల వారీగా ప్రజ లు ఎదుర్కొంటున్న నీటి సమస్యలను వారు, ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళారు. వేసవి కాలంలో ప్రజల నీటి అవస్థలు తీర్చేం దుకు, సమగ్ర మంచినీటి సరఫరాను అందించేందు కు చర్యలు తీసుకో వాలన్నారు. పైప్ లైన్ లీకేజీలకు మరమత్తు చేయించాలని, అవస రమైన చోట కొత్త బోర్లు వేయించాలని కోరా రు. ఈ సందర్భంగా జి.ఎం సునీ ల్ కుమార్ మాట్లాడు తూ..ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల సమ స్యలపై సమీక్షించారని, ఎండి. అశోక్ రెడ్డిని కూడా కలసి యుద్ధ ప్రాతిపదికన పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఆయన కోరారన్నా రు. సాధ్య మైనంత వరకు ఈ ఎండా కాలంలో ప్రజలకు నీటి ఇబ్బంది లేకుండా కృషి చేస్తా మని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, సీనియర్ నాయకు లు జేఏసి నేత వెంకన్న, భాగ్యనంద్ రావు, ఉస్మాన్, వంశీ ముదిరాజ్, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్ రమేష్ ,శివ గౌడ్, వాసు తదిత రులు పాల్గొన్నారు

# అపోలో మెడికల్ కాలేజ్‌లో ఉచిత పిల్లల గుండె వ్యాధుల వైద్య శిబిరం ప్రారంభం



హైదరాబాద్, మార్చి 2025: అపోలో మెడికల్ కాలేజ్, రాష్ట్రీయ బాల్ ఆరోగ్య కార్యక్రమ (ఆర్బీఎస్కే) ఆధ్వర్యంలో జూబ్లీ హిల్స్లో ఉచిత పిల్లల గుండె వ్యాధుల వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. ఈ శిబిరంలో పేద పిల్లలకు ఉచితంగా గుండె సంబంధిత స్క్రీనింగ్, చికిత్సలు అందించనున్నారు. అపోలో హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అపర్ణా రెడ్డి మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయి వైద్యం అందరికీ చేరువ చేయడం లక్ష్యమని తెలిపారు. డీన్ డాక్టర్ కే మనోహర్, గత మూడు సంవత్సరాల్లో 800 పైగా పిల్లలకు ఉచిత గుండె శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ జీ ముకుంద రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ వెంకటి, అదనపు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అబ్దుల్ వాసే, కన్సల్టెంట్ పిల్లల గుండె వైద్య నిపుణులు డాక్టర్ అమోల్ గుప్తా, డాక్టర్ ఉమా మహేశ్వరి, డాక్టర్ కే సాంబమూర్తి, డాక్టర్ సునిల్ కుమార్ స్వైన్, డాక్టర్ మీనా టేహ్రాన్, డాక్టర్ ఆర్ అపర్ణ, డాక్టర్ డీ శశిధర్ తదితరులు పాల్గొన్నారు. శిబిరం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు కొనసాగుతుంది.

# ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు ఆస్ట్రేలియా పేటెంట్ కార్నియా చికిత్సలో కొత్త స్టెమ్ సెల్ థెరపీ



హైదరాబాద్, మార్చి 2025: ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్కు కార్నియా వ్యాధుల చికిత్సలో విప్లవాత్మక మైన స్టెమ్ సెల్ థెరపీకి ఆస్ట్రేలి యా పేటెంట్ లభించింది. ఈ కొత్త థెరపీ లింబల్ ఎపీథీలియల్, స్ట్రోమల్ సెల్స్ సమ్మిళితంగా రూపొందించబడింది. డాక్టర్ సయన్ బసు, డాక్టర్ వివేక్ సింగ్ నేతృత్వంలో అభివృద్ధి చేసిన ఈ థెరపీ కార్నియా మార్పిడికి ప్రత్యామ్నాయంగా, స్వస్థమైన కణాలను పునరుద్ధరించే అవకాశాన్ని అందిస్తుంది.డాక్టర్ వివేక్ సింగ్ మాట్లాడుతూ, ఇది స్ట్రోమల్ స్టెమ్ సెల్ థెరపీకి భారతదేశం తరఫున మంజూరైన తొలి ఆస్ట్రేలియా పేటెంట్ అని తెలిపారు. డాక్టర్ సయన్ బసు మాట్లాడుతూ, ఈ క్లినికల్ ట్రయల్స్ విజయవంతమైతే భవిష్యత్తులో కార్నియా చికిత్సను పూర్తిగా మార్చివేయగలదని తెలిపారు. కార్నియా గాయాలు, కేరటోకోనస్ వంటి సమస్యలకు ఈ థెరపీ ఒక కీలక పరిష్కారంగా మారనుందని పేర్కొన్నారు.ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ డీ బాలసుబ్రమణియన్ మాట్లాడుతూ, కార్నియా వ్యాధుల చికిత్సలో ఇది ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. ఈ పరిశోధన ప్రపంచవ్యాప్తంగా అంధత్వ నివారణలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ సెల్ థెరపీ ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలకు అధునాతన చికిత్సలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు.

# సహజరంగులతో 'హోలీ' జరుపుకోవాలి : మోహనరాజు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సహజ రంగులతో హోళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బి.మోహన్ రాజు అన్నారు. గురువారం ఆయన గౌతంనగర్ లో...హోలీ పర్వదినం గురించి మాట్లాడుతూ..చిన్నా పెద్ద అనే తేడా లేకుండా స్నేహ భావంతో ఉత్సాహంగా, ఉల్లా స వాతావరణంలో అందరూ కలిసి మెలిసి హోలి జరుపుకోవా లన్నారు. సోదర, సమానత్వ భావంతో మెలగడానికి ఈ పండుగ దోహదపడుతుందన్నారు. రసాయన రంగుల వాడకం వల్ల చర్మవ్యాధులు పెరగడంతో పాటు కంటి చూపు కూడా పోయే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. అందు వల్ల అందరూ కృత్రిమ రసాయన రంగుల వాడకా న్ని తగ్గిస్తూ సహజ రంగులనే వాడాలని, కోడి గుడ్లను అనవసరంగా వృథా చేయవద్దని కోరారు. ఈ సందర్భంగా ఆయన గౌతంనగర్ డివిజన్ ప్రజలకు 'హెూలీ' పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# సింగపూర్ యూత్ సెయిలింగ్ చాంపియన్‌షిప్ టోర్నీకి ఎంపిక, భారత సెయిలింగ్ జట్టులో రిజ్వాన్, లాహిరి, వినోద్




హైదరాబాద్,మేజర్ న్యూస్: సింగపూర్ యూత్ సెయిలింగ్ చాంపియన్షిప్ పోటీల్లో పాల్గొనే భారత జట్టుకు హైదరాబాద్కు చెందిన రిజ్వాన్ మొహమ్మద్ (పాట్టిగడ),లాహిరి కొమరవెల్లి (రసూల్పురా), వినోద్ దండు (నల్లగుట్ట) ఎంపికయ్యారు. ఈనెల 14 నుంచి సింగపూర్ లోని నేషనల్ సెయిలింగ్ సెంటర్ లో జరిగే ఈ టోర్నీలో 25 దేశాల నుంచి 200 మంది పాల్గొంటుండగా రిజ్వాన్, లాహిరి గోల్డ్ ఫ్లీట్ కోసం ఎంపికయ్యారు.ఈ ఇద్దరూ అండర్-15 ఆప్టిమిస్ట్ క్లాస్ బోట్స్ విభాగంలో పోటీ పడతారు. ఈ టోర్నీ లో భారత టీమ్ మేనేజర్గా హైదరాబాద్కే చెందిన ధరణి లావేటి వ్యవహరించనుంది. ఆమె గతంలో జూనియర్ 420 క్లాస్లో నేషనల్ చాంపియన్. హైదరాబాద్ కోచ్ సుహీమ్ షేక్ జాతీయ కోచ్గా ఈ టోర్నీలో భారత జట్టుకు మార్గనిర్దేశం చేయనున్నాడు. ప్రస్తుతం ఈ బృందం కొంపల్లిలోని సుచిత్ర అకాడమీలో అత్యుత్తమ ఫిట్నెస్ కోచ్ల నేతృత్వంలో శిక్షణ పొందుతోంది. కాగా, సింగపూర్ చాంపియన్షిప్లో భారత్ నుంచి మొత్తం ఎనిమిది సెయిలర్లు పోటీ పడనున్నారు. హైదరాబాద్ సెయిలర్లకు తోడు చెన్నైకి చెందిన నేషనల్ చాంపియన్ శ్రేయా కృష్ణ, భోపాల్కు చెందిన సమృద్ధి బాథమ్ కూడా ఈ జట్టులో ఉన్నారు. తమకు ఇది మూడో అంతర్జాతీయ టోర్నమెంట్అని, యాట్ క్లబ్లో నాణ్యమైన డైట్, యోగా సాధనతో ఫిట్నెస్ పెంచుకొని బలంగా తయారయ్యామని రిజ్వాన్, లహిరి తెలిపారు. ఈ టోర్నీలో దేశానికి మంచి పేరు తీసుకురావడమే తమ లక్ష్యమని చెప్పారు. రాష్ట్రం నుంచి అంతర్జాతీయ టోర్నీకి సెయిలర్లు ఎంపికవ్వడం పట్ల తెలంగాణ సెయిలింగ్ సంఘం అధ్యక్షుడు, హైదరాబాద్ యాట్ క్లబ్ డైరెక్టర్ సుహీమ్ షేక్ సంతోషం వ్యక్తం చేశాడు.

# ప్రభుత్వ పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు



అమీర్ పేట,మేజర్ న్యూస్:సనత్ నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్) లో నిర్మాణ స్వచ్ఛంధ సంస్థ డీబీఎస్ టెక్ సహకారంతో ఆర్ఓ వాటర్ ప్లాంటును ఏర్పాటు చేసింది.శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్లాంట్ ను డీబీఎస్ టెక్ సంస్థ ఉపాధ్యక్షుడు ప్రశాంత్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్త మాట్లాడుతూ రూ.2లక్షల వ్యయంతో ప్లాంట్ ఏర్పాటు చేసిన డీబీఎస్ టెక్ సంస్థను,అందుకు చొరవ తీసుకున్న నిర్మాణ స్వచ్ఛంధ సంస్థను అభినందించారు.విద్యార్థులకు వేసవిలో ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.భోజనశాల షెడ్డు,సోలార్ కరెంటును ఏర్పాటు చేసినందుకు కూడా వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతోపాటు మాధురి,అనూష, అనిల్ కుమార్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# లైబ్రరీ కార్యదర్శి పద్మజ కు సత్కారం



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్ రెడ్డి హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పొట్లూరు పద్మజా గారిని గ్రేడ్ వన్ లైబ్రరీ చంద్రకళ ,యాదమ్మ ,సునీత అమరావతి ,భాగ్య లక్ష్మి తదితరి ఉద్యోగ మహిళలను మహిళా దినోత్సవ సందర్భంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ గారు మాట్లాడుతూ ఆడబిడ్డలు గౌరవించే సాంప్రదాయం మన తెలంగాణలో ముందు ఉంటది అని ఈ సందర్భంగా వారు తెలిపారు గ్రంథాలయ సంస్థల ఉన్న ప్రతి మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆఫీస్ స్టాఫ్ వెంకటేశ్వర్ రెడ్డి వెంకటేష్ యాదవ్ అవినాష్ రామ్మోహన్ సుఖేష్ మహేందర్ పాల్గొన్నారు

: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# మౌలాలి ప్రజలకు హోలీ శుభాకాంక్షలు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అందరూ కలిసి జరుపుకునే పండుగ 'హోలీ' అని తెలంగాణ ఉద్యమకారులు, మౌలాలి డివిజన్ బీఆర్ఎ స్ సీనియర్ నాయకులు మోనార్ భాగ్యా నం ద్ రావు,తోట నాగేష్ లు అన్నారు. శుక్రవారం హోలీ పురస్కరించుకుని మౌలాలి డివిజన్ ప్రజలకు వారు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం వచ్చాక బిఆర్ఎస్ ప్రభుత్వం హయం లో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయక త్వంలో పండుగలకు ఎంతో ప్రాధాన్యత నిచ్చారని తెలిపారు. పేద-ధనిక, చిన్నా-పెద్ద అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఈ హోలి పండుగను కలిసి మెలిసి సుఖ సంతో షాలతో జరుపుకోవాలని వారు ఆకాంక్షించా రు. చిన్నపిలలకు హెూలీ రంగులు కళ్ళల్లో పడకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రసాయనాలతో కూడిన హానికరమైన రంగులతో కాకుండా సహజ మైన రంగులతో హోళి పండుగను జరుపు కోవాలని నాయకులు భాగ్యానంద్, తోట నాగేష్ సూచించారు.

# మాదిగలకు న్యాయం చేయడం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత




- ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని త్వరగా తీసుకురావాలి
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గ సీతాఫలమండి చౌరస్తా డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహం దగ్గర ఎంఎస్పి హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ, మరియు ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి మాదిగ మాట్లాడుతూ జెడ్పీటీసీ స్థాయి నుండి ముఖ్యమంత్రి వరకు తన ఎదుగుదలకు కారణం మాదిగలే అని అనేక సభల్లో మాట్లాడిన రేవంత్ రెడ్డి నేడు ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేయడాన్ని తన నైతిక బాధ్యతగా గుర్తించాలని డిమాండ్ చేశారు. మాదిగల వల్ల రేవంత్ రెడ్డికి లాభం జరిగిందే తప్ప రేవంత్ రెడ్డి వల్ల మాదిగలకు ఒరిగింది ఏం లేదని అన్నారు. అయితే ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ లేకుండానే 11 వే టీచర్ పోస్టులను భర్తీ చేసి మాదిగలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేసిందని అన్నారు. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకురాకముందే గ్రూపు-1, గ్రూపు-2, గ్రూపు-3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మొదలగు పరీక్షల ఫలితాలు విడుదల చేసి మరొకసారి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేసిందని అన్నారు. మాదిగలకు మాటలు చెప్పి మాలలకు ఉద్యోగాలు దోచి పెడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మాదిగలు దీక్షలు చేస్తుంటే, ఆ దీక్షలను అడ్డుకొని ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణ జరగాల్సిందే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి నాయకులు నందరం సీతారాం మాదిగ, చెందేటి వేణుగోపాల్ మాదిగ, తుమ్మల శివప్రసాద్ మాదిగ, చాగంటి యాదగిరి మాదిగ, కొప్పుల సాయికుమార్ మాదిగ, హరి మాదిగ, మురలీధర్ మాదిగ, చెక్క జగదీశ్వర రావు మాదిగ, దేవేందర్ మాదిగ మరియు స్థానిక సీతాఫలమండి డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బోర్డ్ ఏర్పాటు..




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : నీ.వి చారిటబుల్ ట్రస్టు ద్వారా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కు స్కూల్ బోర్డు ఏర్పాటు చేసిన గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ గాంధీనగర్ డివిజన్,జవహర్ నగర్,కవేలి గ్రౌడ్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కు నీ.వి.చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పాఠశాల పేరుతో వున్న బోర్డును ఏర్పాటు చేయించారు.గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఎ.పావని వినయ్ కుమార్ గారు. కార్పొరేటర్ మాట్లాడుతూ తమ నీ.వి.చారిటబుల్ స్వచ్ఛంధ సంస్థ ద్వారా డివిజన్ లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు, స్కూల్ నేమ్ బోర్డు ఏర్పాటు చేశామని కార్పొరేటర్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ గారు,పాఠశాల ప్రిన్సిపాల్ దేవదాస్, టీచర్లు సౌజన్య,మెరిబా బీజేపీ డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్,శ్రీకాంత్,పి.నర్సింగ్ రావు, ఎం.ఉమేష్,ఆకుల సురేందర్,ఆనంద్ రావు,సాయి కుమార్,స్థానికుడు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక దృఢత్వానికి క్రీడలు దోహదపడతాయి

**భగత్ సింగ్ స్ఫూర్తితో యువత దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి : తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్, శివసేన రెడ్డి**






హైదరాబాద్, మేజర్ న్యూస్: మానసిక దృఢత్వా నికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని, భగత్ సింగ్ స్ఫూర్తితో యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి పిలుపునిచ్చారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని క్రికెట్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ మెమోరియల్ ప్రీమియర్ లీగ్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఐదు రోజుల పాటు జరగనున్న పోటీలకు, మొదటి రోజు పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ క్రీడలు నిర్వహిస్తున్న ఏఐవైఎఫ్ బృందాన్ని వారు అభినందించారు.క్రీడలు శరీర ఎదుగుదలకు, మానసిక స్థైర్య పెంపుదలకు ఉపయోగపడు తుందని అన్నారు. భగత్ సింగ్ కు మన దేశం ఏమి చేసిందని ఆలోచించకుండా....దేశానికి భగత్ సింగ్ చేసిన నిస్వార్థ సేవలను గుర్తించాలని ,తద్వారా భగత్ సింగ్ అడుగుజాడల్లో నేటి యువత నడిస్తే సామాజిక స్పృహ అలవర్చుకో వచ్చని ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగాన్ని అభివృద్ధి పర్చడానికి కృషి చేస్తుందని వారు అన్నారు. విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఆ వ్యాసనాల వల్ల మానసిక ఒత్తిడి తెచ్చి కుటుంబాలకు, సమాజానికి దూరం అయ్యే పరిస్థితి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ,కె. ధర్మేంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.సత్య ప్రసాద్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, కార్యవర్గ సభ్యులు మాజీద్, కళ్యాణ్, అనిల్,హేమంత్, బాలు, విజయ్, సీపీఐ హైదరాబాద్ జిల్లా నేత చెట్టుకింద శ్రీనివాస్ తో పాటు 10జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రగతినగర్ కాలనీలో డ్రైనేజీ పనులు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నేటితో ప్రగతి నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య శాశ్వతంగా పరిష్కారమైనట్లేనని మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. గురువారం ఆమె, మౌలాలి డివిజన్ పరిధి లోని ప్రగతినగర్ కాలనీలో నూతనంగా చేప డుతున్న డ్రైనేజీ పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...కాలనీ వాసుల అభ్యర్థన మేరకు డ్రైనేజీ పనులను ప్రారంభించామని తెలిపారు. ఈ పనులు పూర్తి అయితే కాలనీ లో డ్రైనేజీ సమస్యలకు శాశ్వతంగా చెక్ పడి నట్లేనని అన్నారు. తమ కాలనీలో ధీర్ఘ కాలి కంగా అపరిష్కృతంగా ఉన్న డ్రైనేజీ సమస్య ను పరిష్కారం చేసిన కార్పొరేటర్ కు ఈ సందర్భంగా కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజిగిరి సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, ప్రగతినగర్ కాలనీ ప్రెసిడెంట్ సంపత్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుట్ల నర్సింహ్మా యాదవ్ పుట్టిన రోజు వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాలనీల వాసులు**



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మా యాదవ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చింతల్‌కుంట లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అభిమానులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిదులు, నాయకులు, కాలనీల వాసులు, అభిమానులు పాల్గొని కుట్లను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధ్యక్షుడుగా, కాలనీ అధ్యక్షుడుగా నిత్యం ప్రజల మధ్యలో ఉంటు సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే కుట్ల నర్సింహ్మా యాదవ్ రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఈ సందర్భంగా అభిమానులు ఆకాంక్షించారు. తనపై అభిమానంతో శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాలనీల వాసులకు కుట్ల నర్సింహ్మా యాదవ్ కృతజ్జతలు తెలిపారు.

## టిఎన్‌జిఓ కేంద్ర సంఘం-అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః టిఎన్‌జిఓస్ కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో నాంపల్లి గృహకల్పలోని కార్యాలయంలో ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ పెద్దలు కోదండరామ్,అద్దంకి దయాకర్,ఫహీముద్దీన్ ఖురేషి,మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఇఫ్తార్ కార్యక్రమంలో ఉద్యోగులకు ఫలహాలతోపాటు భోజన సదుపాయంకూడ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం ,జిల్లా కార్యవర్గం సభ్యులు,వివిధ యూనిట్ల అధ్యక్ష,కార్యదర్శులు,సభ్యులు,కుటుంబ సభ్యులు,బంధుమిత్రులుపాల్గొన్నారు. అతికొద్ది సమయంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ కు విచ్చేసిన వారందరికి శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ముజీబ్‌హుస్సేనీ అన్నారు.

# ఎమ్మెల్సీ కవిత పుట్టినరోజు వేడుకలు



ముషీరాబాద్,మేజర్ న్యూస్: ఎమ్మెల్సీ కవిత పుట్టినరోజు వేడుకలను కవాడిగూడ డివిజన్లోని బండమైసమ్మ కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. బాలలకు స్వీట్లు పంచారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్,బీఆర్ఎస్ నేత ముఠాజయసింహతో పాటు పలువురు బీఆర్ఎస్‌నేతలు ,మహిళానేతలు పాల్గొన్నారు.గాంధీనగర్ డివిజన్‌లోని లలితా పరమేశ్వరిదేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు రాకేశ్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# నకిలీ కరెన్సీ రాకెట్ గుట్టు రట్టు

## ఏడుగురిని అరెస్ట్ చేసిన ఎల్బీనగర్ పోలీసులు

## రూ. 11లక్షల నకిలీ, రూ. 4 లక్షల ఒరిజినల్ కరెన్సీ స్వాధీనం



హయత్ నగర్, మేజర్ న్యూస్ : నకిలీ కరెన్సీ రాకెట్ ముఠా గుట్టు రట్టయ్యింది. ఎల్బీనగర్ నగర్ పోలీసులు నకిలీ కరెన్సీ రాకెట్ను ఛేదించి ఏడుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రూ. 11.50 లక్షలు నకిలీ కరెన్సీ, రూ. 4 లక్షల అసలు కరెన్సీ, 7 మొబైల్ ఫోన్లుఒక హోండా సిటీ కారును స్వాధీనం చేసుకున్నారు. డీసీపీ ప్రవీణ్కుమార్వివరాల ప్రకారం.. పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీలోని శబరి హిల్స్ కాలనీలో నివాసముంటున్న చిన్నోళ్ల మాణిక్యరెడ్డి(49), నల్గొండ జిల్లా దోమలపల్లి మండలం పారాపల్లిగూడెం గ్రామానికి చెందిన మామిళ్ల జానయ్య(34), రంగారెడ్డి జిల్లా మంచాల మండలం లోయపల్లి గ్రామానికి చెందిన బిలకంటి భరత్ కుమార్(36), మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం ముచ్చింతల గ్రామానికి చెందిన జెల్లా వెంకటేశ్(31), రంగారెడ్డి జిల్లా మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన డొంకని సత్యనారాయణ(40), మహబూబ్ నగర్ జిల్లా తొర్రూర్ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన గుండాల వెంకటేశ్(28) రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీలోని శబరి హిల్స్ లో నివాసం ఉంటున్నాడు. ఏపీలోని విశాఖపట్నం జిల్లా బాపూజీ నగర్, కంచర్లపాలెం చెందిన కె.శివ శంకర్(27), పరారీలో ఉన్న గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ కు చెందిన సురేశ్ అలియాస్ సురేశ్ భాయ్ మొత్తం ఎనిమిది మంది ముఠాగా ఏర్పడి నకిలీ కరెన్సీ నోట్లు చలామణి చేస్తున్నారు. కేసులో ప్రధాన నిందితుడు మాణిక్యరెడ్డి కూకట్పల్లి ప్రాంతంలోని నిజాంపేటలో నివసిస్తున్నప్పుడు, అతడి భార్య గుండెపోటుతో మృా ఎతి చెందారు. ఈ క్రమంలో అతడి వ్యాపారం పూర్తిగా దెబ్బతిన్నది. తక్కువ సమయంలో సులభంగా డబ్బు సంపాదించడానికి నకిలీ కరెన్సీ చలామణి చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో ఇతడు ఆన్లైన్లో గుజరాత్లోని అహ్మదాబాద్ నివాసి, నకిలీ కరెన్సీ నోట్లను అమ్మే సురేశ్ అలియాస్ సురేశ్ భాయ్ అనే వ్యక్తిని సంప్రదించాడు. జనవరిలో మాణిక్యరెడ్డి అహ్మదాబాద్కు వెళ్లి సురేశ్ రూ. 1లక్ష ఒరిజినల్ కరెన్సీ చెల్లించి, రూ. 11.50 లక్షల నకిలీ కరెన్సీ కొనుగోలు చేశాడు. అనంతరం నకిలీ కరెన్సీ చలామణి చేయడానికి మాణిక్యరెడ్డి తన ప్రణాళికను జానయ్య, జె.వెంకటేశ్, సత్యనారాయణ, భరత్, జి.వెంకటేశ్ కు వివరించాడు. నకిలీ కరెన్సీతోపాటు నకిలీ బంగారం బిస్కెట్లు విక్రయించడానికి కుట్ర పన్నారు. జానయ్య నకిలీ కరెన్సీని కొనుగోలు చేసేవారిని మాణిక్యరెడ్డికి పరిచయం చేసేవాడు. ఇతను రూ. లక్ష అసలు కరెన్సీని తీసుకొని రూ. 4 లక్షలు నకిలీ కరెన్సీ ఇచ్చేవాడు. మాణిక్య రెడ్డి, అతడి అనుచరులు అక్కడి నుంచి పరారయ్యేవారు. గుజరాత్ కు చెందిన సురేశ్ ఈ నెల 11న మాణిక్యరెడ్డికి ఫోన్ చేసి విశాఖపట్నంలోని కంచర్లపాలెం నివాసి శివశంకర్ను ఫోన్ ద్వారా పరిచయం చేసి, నకిలీ కరెన్సీ నోట్లు ఇవ్వాలని సూచించాడు. శివశంకర్ ను హైదరాబాద్ కు రావాలని మాణిక్యరెడ్డి చెప్పాడు. ఈ క్రమంలో ఈ నెల 13న శివ శంకర్ రూ. 4 లక్షల అసలు కరెన్సీతో హైదరాబాద్ లోని ఎల్బీనగర్ ప్రాంతం చింతలకుంటకు వచ్చాడు. చింతలకుంట చెక్పోస్ట్ సమీపంలోని మెక్డొనాల్డ్స ఎదురుగా మాణిక్యరెడ్డి, అతడి అనుచరులతో వ్యాపారం చేస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎల్బీనగర్ పోలీసులు మొత్తం ఏడుగురు నిందితులను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి, విచారించారు. వీరి నుంచి హోండా సిటీ కారు (08--1233), 10 నకిలీ బంగారు బిస్కెట్లు, రూ. 11.50 లక్షల నకిలీ కరెన్సీ, రూ. 4 లక్షల అసలు కరెన్సీ, 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, ఏడుగురు నిందితులను రిమాండ్ కు తరలించారు. కేసు దర్యాప్తులో ఎల్బీనగర్ అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు, ఏసీపీ కృాఎష్ణయ్య, సీఐ వినోద్ కుమార్, ఎస్సై నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కవయిత్రి మొల్లమాంబ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి : కైతాపురం జితేందర్



మియాపూర్,మేజర్ న్యూస్ : కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని హఫీజ్ పేట్ కుమ్మర సంఘం అధ్యక్షుడు కైతాపురం వెంకటేష్ కోరారు. రామాయణాన్ని సంస్కృాఎతం నుండి తెలుగులోకి అనువదించిన కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను గురువారం హఫీజ్ పేట్ గ్రామం, కుమ్మర బస్తీలో హఫీజ్ పేట్ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కైతాపురం వెంకటేష్ , ప్రధాన కార్యదర్శి కైతాపురం జితేందర్ మాట్లాడుతూ రామాయణాన్ని సంస్కృాఎతం నుండి తెలుగులోకి అనువదించిన గొప్ప కవయిత్రి, కుమ్మర కుల ఆడపడుచు కవయిత్రి మొల్లమాంబ 16వ శతాబ్దం కు చెందినదని అన్నారు. హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహిస్తున్నదని కానీ రాష్ట్రవ్యాప్తంగా కూడా మొల్లమాంబ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట్ కుమ్మర సంఘం నాయకులు సందపేట్ సత్తయ్య , కైతాపురం పాపయ్య , సందపేట్ సురేష్ , కైతాపురం కృాఎష్ణ , సందపేట్ రాకేష్ , కైతాపురం కౌశిక్ ఇతరులు పాల్గొన్నారు.

# భర్త చేతిలో భార్య హతం

## పీఎస్‌లో లొంగిపోయిన నిందితుడు

### మృతదేహం మార్చురికి తరలింపు... కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న బోరబండ పోలీసులు



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. అనుమానం పెనుభూతమై భర్త చేతిలో భార్య హతం అయిన విషాద సంఘటన బోరబండ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన నరేందర్ భార్య పద్మ ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటు పాల వ్యాపారం చేస్తున్నాడు. బుదవారం రాత్రి దంపతుల మధ్య జరిగిన గొడవలో నరేందర్ (53) భార్య పద్మను (48) కొట్టడంతో పాటు గొంతు నులిమిన మేరకు ఉదయం నిద్రలేచి చూసే సరికి ఆమేలో ఏలాంటి కదలికలు లేకపోవడంతో భార్య మృతిచెందిందని తెలుసుకొని నరేందర్ పోలీసు స్టేషన్‌కు వచ్చి లొంగిపాయాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు వెస్ట్ జోన్ డీసీపి విజయ్‌కుమార్, ఏసీపీ వెంకటరమణ ఇన్స్‌పెక్టర్‌తో కలిసి ఘటన స్థలాన్ని గురువారం పరిశీలించి కుటుంబ సభ్యుల ద్వార వివరాలు సేకరించారు. అందిన సమాచారం ప్రకారం భార్యపై అనుమానం కల్గిన నాటి నుండి దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. బుధవారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చిన సమయంలో భార్యభర్తలు గొడవ పడిన క్రమంలో నరేందర్ పద్మను కొట్టడంతో పాటు ఆవేశంలో గొంతు నులివూడు ఉదయం భార్య మరణిచిందని తెలుకొని నరేందర్ స్టేషన్‌లో లొంగిపోయాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చురికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## నగర ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు

### జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):హోలీ పండుగను పురస్కరించుకొని నగర ప్రజలకు జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి శుభాకాంక్షలు తెలిపారు.హోలీ పండుగ భారతీయ సంస్కృాఎతిలో ఎంతో ప్రత్యేకమైనదని, ఇది రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిందని, హోలీ పండుగ ప్రజల మధ్య ఆనందాన్ని, ఐక్యతను, ప్రేమను చాటిచెప్పే ఉత్సవంగా జరుపుకుంటారని ఆయన పేర్కొన్నారు.హోలీ పండుగ ఆనందం, ఉల్లాసం, సామరస్యానికి సంకేతంగా, కొత్త శుభారంభానికి సూచికగా జరుపుకుంటారని అన్నారు. ప్రజలు సురక్షితంగా, ఆనందంగా హోలీ వేడుకలను జరుపుకోవాలని, పర్యావరణానికి హాని చేయని రంగులను ఉపయోగించాలని సూచించారు.

## అక్రమంగా షెడ్ల నిర్మాణాలు..!

### – పట్టించుకోని అధికారులు

### – భారీగా ప్రభుత్వ ఆదాయానికి గండి



హయత్ నగర్, మేజర్ న్యూస్ః ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ అక్రమ షెడ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీ చూడన ట్లుగా వ్యవహరిస్తున్నారు. అడ్డుకోవాల్సిన ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. స్థానికులు సమాచారం అందించినా పట్టించు కోకపోవడంతో అధికారులు ఆమ్యామ్యా లకు అలవాటు పడ్డారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొనసాగుతున్న అక్రమ షెడ్ల నిర్మాణాలు హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్లలో అక్రమ షెడ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్యనగర్ కాలనీ డబుల్ బెడ్రూాల పక్కనే భారీ షెడ్డు నిర్మాణం చేపట్టారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్ట పక్కన ఉన్న స్వాతి రెసిడెన్సీలోనూ మరో షెడ్డు నిర్మాణం



కొనసాగుతున్నాయి. ఆయా నిర్మాణాలకు పర్మిషన్లు లేకపోవడంతో స్థానికులు ప్రశ్నించినా వారిపై దురుసుగా ప్రవర్తిస్తున్నారు. అధికారులకు చెబితే వారు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సమాచారం అందుకున్న అధికారులే జేబులు నింపుకొంటున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు స్పందిస్తారనుకుంటే అక్రమార్కులకు సపోర్ట్ చేస్తున్నారని నిర్మాణాలు కొనసాగిస్తున్నవారే ధీమా వ్యక్తం చేస్తుండడం ఆశ్చర్యానికి గురి చేస్తున్న విషయం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను తొలగించే చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

సూర్య
www.suryaa.com

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

అల్వాల్, ఉప్పల్

ఆసక్తి గల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్‌ఆర్

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో సూచించిన.. ఆస్ట్రియాలోని ఏటీ-ఎస్ గ్లోబల్ డైరెక్టర్ డాక్టర్ వెంకట్




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అభివృద్ధి చెందుతున్న అధునాతన సాంకేతికతలను వర్ధమాన ఇంజనీర్లు అందిపుచ్చుకోవాలని ఆస్ట్రియాలోని ఏటీ అండ్ ఎస్ ఏజీలో అప్లికేషన్ ఇంజనీరింగ్ గ్లోబల్ డైరెక్టర్ డాక్టర్ వెంకట్ మొక్కపాటి సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'అధునాతన సెమీకండక్టర్ ప్యాకేజింగ్ టెక్నిక్స్'పై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. టూడీ, త్రీడీ, అభివృద్ధి చెందుతున్న ఫోర్ డీ ప్యాకేజింగ్ తో సహా సెమీకండక్టర్ ప్యాకేజింగ్ టెక్నాలజీలలో తాజా పురోగతుల గురించి డాక్టర్ మొక్కపాటి విలువైన సమాచారాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. ఫోర్ డీ పరిజ్ఞానం లోని మడత లేదా వంపు ద్వారా అన్ని భాగాలకు విద్యుత్ కనెక్టివిటీని పెంచుతుందన్నారు. బాల్ గ్రిడ్ అర్రే, చిప్ స్కేల్ ప్యాకేజీ, కోర్ లెస్ ప్యాకేజింగ్ వంటి ఆధునిక ప్యాకేజింగ్ నిర్మాణాలలో ఉపయోగించే అధునాతన బిల్డ్-అప్ మెటీరియల్ లకు పెరుగుతున్న డిమాండ్ ను ఆయన వివరించారు. ప్యాకేజింగ్ పనితీరును మెరుగుపరచడానికి ఫైన్ లైన్,స్పేస్,ఫైన్ వయా పిచ్,క్యూరింగ్,రీఫ్లో సమయంలో తక్కువ వార్ ఫేజ్,అధిక ఇన్సులేషన్ విశ్వసనీయత వంటి కీలక అంశాలను డాక్టర్ మొక్కపాటి వివరించారు.భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, డాక్టర్ మొక్కపాటి అధునాతన ప్యాకేజింగ్, ఐసీ సబ్ స్ట్రేట్ లలో ఆవిష్కరణలను చర్చించారు. సెమీకండక్టర్ టెక్నాలజీలోని ప్రధాన ధోరణులపై కూడా ఆయన ప్రసంగించారు. కీలకమైన సాంకేతికాంశాలు, సెమీకండక్టర్ తయారు చేసే ప్రముఖ పరిశ్రమలు, వాల్యూ చెయిన్ పై కృత్రిమ మేధస్సు ప్రభావం పెరగడాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.ఈ ఉపన్యాసం హై-ఫెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ (హెచ్ పీసీ)వెనుక ఉన్న ఆర్కిటెక్చర్, భవిష్యత్ ఆవిష్కరణలను నడిపించే సెమీకండక్టర్ చిప్ లతో సహా ముఖ్యమైన పరిశ్రమ మార్పులను డాక్టర్ మొక్కపాటి వివరించారు. భారతదేశంలో విస్తరిస్తున్న సెమీకండక్టర్ తయారీ రంగంపై విలువైన సమాచారాన్ని అందించారు.మైక్రోన్, రెనెసాస్,స్టార్స్,కేన్స్ టెక్నాలజీ,టాటా-పీఎస్ఎంసీ, అదానీ-టవర్ సెమీకండక్టర్ వంటి కంపెనీల కీలక ప్రాజెక్టులను ఆయన ప్రస్తావించారు. విద్యార్థులను ప్రశ్నలడగమని ప్రోత్సహిస్తూ,వాటికి డాక్టర్ మొక్కపాటి సందర్భోచిత జవాబులిచ్చారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి, కార్యక్రమ నిర్వాహకుడు ప్రొఫెసర్ ఎం.ప్రశాంత రెడ్డి అతిథిని సత్కరించి, ఆయన అమూల్యమైన సమయాన్ని గీతం విద్యార్థుల కోసం కేటాయించి, అధునాతన సాంకేతికతపై అవగాహన పెంచినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.







ప్రకృతి ఒడిలో సృజనకు పదును దుర్గం చెరువు వద్ద చార్ కోల్ కార్యశాల నిర్వహించిన గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్

ప్రశాంతమైన ప్రకృతిలో మనస్సు ప్రశాంతంగా ఉండడమే గాక అటు భావుకతతో పాటు ఇటు సృజనాత్మకత పెల్లుబకడం సహజం. ఆ నేపథ్యాన్ని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ తనకు అనుకూలంగా మలచుకుంటూ, దుర్గం చెరువు సమీపంలోని పచ్చని అందాలు,చల్లని మలయ మారుతాల మధ్య 'బ్లాంక్ కాన్వాస్ నుంచి మాస్టర్ పీస్ వరకు' అనే ఇతివృత్తంతో ఒక కార్యశాల నిర్వహించింది. ఇందులో బాలల నుంచి వయోజనుల వరకు, అన్ని వయస్సుల వారు పాల్గొని, తమ సృజనాత్మకతకు పదును పెట్టారు.

ఈ కార్యశాల ఉల్లాసభరితమైన, సృజనాత్మక వాతావరణంలో సాగింది. పెయింగ్ వేయడాన్ని నేర్చుకోవడం ఆరంభించిన వారి నుంచి అనుభవజ్ఞులైన కళాకారుల వరకు అందరూ తరలివచ్చి, చార్ కోల్ డ్రాయింగ్ పట్ల తమ ప్రేమను ప్రదర్శించారు. వారి ఉత్సాహం, ప్రతిభ ఈ కార్యక్రమాన్ని చాలా ప్రత్యేకంగా చేసింది. గీతం అధ్యాపకుల నుంచి వారికి తగిన మార్గదర్శనం లభించడమే గాక, వారి కళాత్మక ప్రతిభను అన్వేషించడంలో సహాయపడింది. ఈ కళాత్మక సాహసయాత్రలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఇటువంటి కార్యశాలలు మున్ముందు మరిన్ని జరుపుకుందామని, అందుకు అందరూ సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# అశోక వన్ మాల్ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను సత్కరించింది




ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : అశోకా డెవలపర్స్ అండ్ బిల్డర్స్ లిమిటెడ్ వెంచర్ అయిన అశోక వన్ మాల్, మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించింది. ఇందులో భాగంగా మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమం, స్ఫూర్తిదాయక మహిళలకు సత్కార సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా భద్రత, శ్రేయస్సు, సామాజిక బాధ్యత, నాయకత్వం వంటి అంశాలపై చర్చలు జరిగాయి. వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన మహిళలు తమ అనుభవాలను పంచుకున్నారు. మాల్ మేనేజ్‌మెంట్, మహిళల కృషిని గుర్తించి వారికి సత్కారం అందజేసింది.

సన్మాన కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు, రచయిత, నిర్మాత నీలకంఠ మరియు అశోక వన్ మాల్ మేనేజర్ క్షితిజ్ ప్రత్యేక అతిథులుగా హాజరై, గౌరవనీయ మహిళా నాయకులకు అవార్డులను అందజేశారు. సత్కారం అందుకున్న మహిళలు దంతుర్తి వెంకట్ రత్నం (84 ఏళ్ల సామాజిక కార్యకర్త) మహిళల హక్కుల కోసం చేసిన కృషికి గౌరవించబడ్డారు. నిషా కర్కి (సర్టిఫైడ్ మహిళా, చైల్డ్ కౌన్సెలర్) మహిళల భద్రత, రహదారి భద్రతలో ఆమె చేసిన కృషికి గుర్తింపు పొందారు. ఆకృష్ణ బెల్లానీ (మెరిడియన్ స్కూల్ ప్రిన్సిపాల్) విద్యా రంగంలో వినూత్న కార్యక్రమాలకు మార్గదర్శకత్వం వహించినందుకు సత్కరించారు.తాన్య దాగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సైక్లింగ్ చేసి, సంకల్ప శక్తికి నిదర్శనంగా నిలిచినందుకు సన్మానించారు.ఈ సందర్భంగా అశోకా డెవలపర్స్ అండ్ బిల్డర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. జైదీప్ రెడ్డి మాట్లాడుతూ, "ఈ అసాధారణ మహిళల విజయాలను జరుపుకోవడం మా గౌరవంగా భావిస్తున్నాము. మహిళా సాధికారత కోసం మా నిబద్ధత అశోక వన్ మాల్ ద్వారా కొనసాగుతూనే ఉంటుంది" అని పేర్కొన్నారు.

# జియాగూడ ఇమాంపురా కమ్యూనిటీహాల్‌లో ఘనంగా మహిళా వారోత్సవ వేడుకలు

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ఃఅంతర్జాతీయ మహిళా వారోత్సవాల్లో భాగంగా జియాగూడ ఇమాంపురాలోని కమ్యూనిటీహాల్‌లో నవ భారత సంఘం,ఐద్వాల సంయుక్త ఆధ్వర్యంలో మహిళా వారోత్సవాల కార్యక్రమం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టి. జ్యోతి విచ్చేసి,ప్రసంగిస్తూ మహిళలు తమ హక్కుల సాధనకోసం అందరు కల్సికట్టుగా నడుంబిగించవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర కార్యదర్శి వి. శశికళ,నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్వింద్ లిమిటెడ్ 'ఫర్ ఆల్ కైండ్స్ ఆఫ్ కూల్' అనే ప్రచారం ఆవిష్కరణ

Arvind
FASHIONING POSSIBILITIES

హైదరాబాద్, మేజర్ న్యూస్ అర్వింద్ లిమిటెడ్, సకల ఫైబర్నుంచి ఫ్యాషన్ దాకా ప్రగతిశీల పరిష్కారాలను అందించే సంస్థ, ప్రపంచవ్యాప్తంగా, దేశీయ కస్టమర్ల కోసం తన తాజా వేసవిక్యాంపెయిన్ని "లినెన్ బై అర్వింద్, ఫర్ ఆల్ కైండ్స్ ఆఫ్ కూల్" అనే పేరుతో విడుదల చేసింది. ఈ క్యాంపెయిన్, లినెన్ను వేసవికిఅత్యుత్తమ వస్త్రంగా పరిచయం చేయడంపై అర్వింద్ లిమిటెడ్యొక్క సంకల్పాన్ని దృష్టిలో ఉంచుకొని, ఇది వినియోగదారులకుశ్వాసవంతమైన, అందమైన సౌకర్యవంతమైన ఎంపికనుఅందిస్తుంది.

ప్రచారంతో పాటు, ఆర్వింద్ లిమిటెడ్ తమ లినెన్ కలెక్షన్ను 300 కొత్త డిజైన్లతో పెంచింది. ఈ తాజా శ్రేణి, ఇంటెల్లీ-ఫాబ్రిక్ టెక్నాలజీనిఅంగీకరిస్తోంది, ఇందులో ముడుతలు రానివ్వని లినెన్, శ్వాసతీసుకునే మిశ్రమాలు, నూలు మిశ్రమ లినెన్ ఫాబ్రిక్స్ వంటివిఉన్నాయి, ఇవి నేటి జీవనశైలికి అనుగుణంగా ఉంటాయి. సూటింగ్శ్రేణి కూడా విస్తరించాయి, ఇందులో సొగసైన మరియుసౌకర్యవంతమైన లినెన్ ఎంపికలు ఉన్నాయి, ఇవి ప్రొఫెషనల్మరియు ప్రత్యేక సందర్భాలకు తగినవి. ఈ కొత్త కలెక్షన్ 160ం ఆర్వింద్ లిమిటెడ్ స్టోర్లలో మరియు దేశవ్యాప్తంగా ప్రముఖమల్టీ-బ్రాండ్ అవుట్లెట్లలో అందుబాటులో ఉంది.ప్రచారంపై మాట్లాడుతూ, అర్వింద్ లిమిటెడ్ - నిట్స్ మరియు రిటైల్విభాగం చీఫ్ బిజినెస్ ఆఫీసర్, ప్రణవ్ దేవ్ చెప్పారు, "లినెన్ఎప్పుడూ వేసవికి సంబంధించిన వస్త్రంగా పరిచయమైనది, కానీ ఈసేకరణతో, ఇప్పుడు దాన్ని కేవలం వేసవికి చెందిన వస్త్రంగాకాకుండా, మరిన్ని సీజన్లకు అనుకూలమైన వస్త్రంగా చూడాలనేసమయం వచ్చింది. ఈ ప్రచారం ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు రిటైల్ దుకాణాలలో ప్రత్యక్ష ప్రసారం అవుతోంది.లినెన్ వ్యక్తులు స్టైల్ మరియు కంఫర్ట్ ను అనుసరించే విధానాల వైవిధ్యాన్నితెలియజేస్తుంది: లేజీకూల్: కొన్ని శైలీలు అవి శ్రమ లేకుండా ఉంటేనే మంచిఉంటాయి. ఈ సేకరణ అలసట లేకుండా ధరించేను వారు ఇష్టపడేవాళ్ల కోసం రూపొందించబడిందిబీ గాలికి తేలికగా, రిలాక్స్డ్ ఉన్నఫిట్లు అవి కనిపించడంలోనే కాకుండా ధరిస్తున్నప్పుడు కూడాసుఖంగా ఉంటాయి.

డిజిటల్ కూల్: నిత్యం కదలాడే వారి కోసం ఈ సేకరణరూపొందించబడింది. ఇది తేలికపాటి, శ్వాస తీసుకునే వస్త్రాలను, సులభంగా చొరవ చూపే శైలితో కలపడానికి అనువైనది. మీ పనిగంటలు గడుపుతున్నప్పటికీ లేదా సడన్గా బయటకువెళ్ళిపోతున్నప్పటికీ,ఈ దుస్తులు కంఫర్ట్ను కోల్పో కుండాఆకర్షణీయమైన లుక్స్ అందిస్తాయి.డిజిటల్ కూల్: ఇది సంప్రదాయ శైలీ ఆధునికరూపకల్పనను మిళితం చేసిన సేకరణ, ఈ శైలిని ప్రేమించే వారికీ. లినెన్తో పాటు అనుకూలమైన, సరికొత్త డిజైన్లు ఈ వస్త్రాలనువ్యాపార సమావేశాలు నుంచి వేడుకల వరకూ అన్ని సందర్భాల్లోసరిపోతాయనే స్థాయికి తీసుకెళ్ళిపోతాయి.

# ఐక్యూఓఓ నియో 10ఆర్ ఆవిష్కరణ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఐక్యూఓఓ అధిక పనితీరు గల స్మార్ట్ ఫోన్ బ్రాండ్ తన తాజా పవర్ హౌస్ ఐక్యూఓ నియో 10ఆర్ లాంచ్‌ను ప్రకటించింది. కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేస్తూ ఐక్యూఓఓ నియో 10ఆర్ కళాశాల విద్యార్థులు, టెక్ ఔత్సాహికులు, యువ గేమర్‌ల కోసం రూపొందించబడింది. స్మార్ట్ ఫోన్ సరికొత్త స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్3 మొబైల్ ప్లాట్‌ఫారమ్, ఆల్ట్రా స్మూత్ స్టేబుల్ 90ఎఫ్ పీఎస్, గేమింగ్ కోసం 144 హెచ్ జెడ్ రిఫ్రెష్ రేట్ సెగ్మెంట్ సన్నని 6400 ఎంఏహెచ్ బ్యాటరీతో సహా అత్యాధునిక ఫీచర్లను కలిగి ఉంది. ఐక్యూఓఓ 10ఆర్ ధర 8ప్లస్128 జీబీ వేరియంట్‌కు రూ. 26,999 నికర ప్రభావవంతమైన ధర రూ. 24,999, 8ప్లస్ 128 జీబీ వేరియంట్ కోసం రూ. 28,999 (నికర ప్రభావవంతమైన ధర రూ. 26,999) వేరియంట్ 8ప్లస్ 30,99 రూ. ప్రభావవంతమైన ధర రూ. 28,999)12ప్లస్ 256 వేరియంట్ కోసం. ఇది రెండు రంగు ఎంపికలలో అందుబాటులో ఉంటుంది. ర్యాగింగ్ బ్లూ, మూన్‌నైట టైటానియం. అదనంగా ఐక్యూఓఓ నియో 10ఆర్ ఇప్పుడు ప్రీ బుకి ంగ్ కోసం అందుబాటులో ఉంది. ఐక్యూఓఓ ఇ-స్టోర్ అమెజాన్.ఇన్‌లో మార్చి 19 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విక్రయించబడుతుంది.

# జే. కిషన్ రావు (లోక్ సత్తా) ఇక లేరు

- 30 ఏళ్లకు పైగా విద్యా రంగంలో సేవలు
- లోక్ సత్తా పార్టీలో పనిచేసిన కిషన్ రావు
- తెలంగాణ ఉద్యమానికి మద్దతు
- సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్‌లో సైతం సేవలు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: లోక్ సత్తా సీనియర్ నాయకులు విద్యారంగంలో విశేష సేవలు అందించిన జే. కృాఎష్ణారావు తుది శ్వాస విడిచారు. పూర్వ కరీంనగర్ జిల్లా రుదవ్రరం గ్రామానికి చెందిన జే కిషన్ రావు (88) 30 ఏళ్లకు పైగా విద్యారంగంలో విశేష సేవలు అందించి గెజిటెడ్ హెడ్ మాస్టర్ గా పదవి విరమణ చేశారు. ఆయనకు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అనంతరం లోక్ సత్తా పార్టీలో డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ తో కలిసి పని చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గం నుండి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో ఆయన గెలువుకు కృాఎషి చేశారు. తెలంగాణ ఉద్యమంలో సైతం టిజేఏసీలో పనిచేసిన కృాఎష్ణారావు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కావాలని ఆకాంక్షించారు. కొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి గురైన జే. కృాఎష్ణారావు ఏఐజీ ఆసుపత్రిలో చేరారు. చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. కూకట్ పల్లిలోని వెంకటరావు నగర్ స్మశాన వాటికలో అంత్యక్రియలు పూర్తి చేశారు.

## జలమండలి ఎండీ అశోక్ రెడ్డిని కలిసిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని గురువారం శేరిలింగంపల్లి నియోజకగవరం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పరిష్కారించాల్సిన డ్రైనేజీ వ్యవస్థ, వాటర్ వర్క్స్ సమస్యలపై, చేపట్టాల్సిన పలు అభివృాఎద్ధి పనుల కొరకై నిధుల మంజూరి గురించి చర్చించారు. శేరిలింగంపల్లి నియోజకర్గంలో నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అరెకపూడి గాంధీ కోరారు. నియోజకవర్గంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించి,అభివృాఎద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలనీ గాంధీ విజ్ఞప్తి చేశారు. త్వరితగతిన పైప్ లైన్ నిర్మాణ పనులను పూర్తిచేసే విధంగా అధికారులను ఆదేశించాలని అన్నారు..దీనికి సానుకులంగా స్పందించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ సీవరేజ్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని విడతల వారీగా నిధులను సమకూరుస్తానని హామీ ఇచ్చారు. దీనికి ఎమ్మెల్యే గాంధీ ఎండీ అశోక్ రెడ్డి ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత



హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చేయూతను అందిస్తామని మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. గురువారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో ఉన్న ఉన్నత ప్రభుత్వ పాఠశాల, మన్సూరాబాద్ చౌరస్తాలో బిసి కాలనీ ప్రైమరీ స్కూల్ లో కూడా ఎన్నో నెలలుగా పాఠశాలకు రావడానికి ప్రధానమైన రోడ్డు ఉండడం వలన విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉండడం, మరుగుదొడ్ల సమస్య ఉండడంతో ఆయన డీఈవో, ఎంఈఓ వాళ్ళ దృాఎష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మన్సూరాబాద్ చౌరస్తా బీసీ కాలనీ ప్రైమరీ పాఠశాలలో పక్కన ఉన్న స్థలం వారి గోడ కూలి చాలా రోజులు అవుతుండటంతో పాఠశాల ఉపాధ్యాయులు ప్రభుత్వం దృాఎష్టికి మరియు అధికార దృాఎష్టికి తీసుకెళ్లిన ఎవరు స్పందించకపోవడంతో, తానే స్వయంగా సుమారు రూ.50 వేలుతో నూతన గోడను విద్యార్థులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు గ్రైనేట్ తో నిర్మించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా తన మిత్రుడు అరుణ్ తేజ్, ఓ ప్రైవేట్ విద్యాసంస్థ నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ముఖ్యంగా బాలికలు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేసిన వెంటనే స్పందించి సుమారు రూ. 2 లక్షల రూపాయలతో అరుణ్ తేజ్, లక్ష రూపాయలతో ఓ ప్రైవేట్ పాఠశాల వారు మరుగుదొడ్లను, ప్రహరీ గోడను మరియు గేట్లను విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేయిస్తున్నారని వారిని అభినందిస్తూ ప్రస్తుతం జరుగుతున్న పనులను పరిశీలించినట్లు తెలిపారు. అదేవిధంగా వెంటనే స్పందించి సహాయం చేస్తున్న వీరికి హృాఎదయపూర్వక కృాఎతజ్ఞతలు తెలియజేశారు. జి.ఎస్. ఐ బండ్లగూడ రోడ్డు వైపు ఉన్న గేటు వలన పిల్లలకు రోడ్డు దాటేందుకు, స్కూల్లోకి రావడానికి ఇబ్బందికరంగా ఉండడంతో అక్కడి నుండి గేటును మూసేసి ప్రభుత్వ హాస్పిటల్ సౌత్ అండ్ పార్క్ కాలనీ వైపు ఉన్నత పాఠశాల విద్యార్థులు వెళ్లడానికి మరియు ప్రైమరీ స్కూల్ విద్యార్థులు వెళ్లడానికి ప్రభుత్వ హాస్పిటల్ ముందు గేటు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో ఉన్న ఖాళీ స్థలంలో వారం రోజులలో పవర్ వాటర్ బోర్ వేయించి,పవర్ బోర్ ను కూడా వేసవికాలంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు వేయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. అదేవిధంగా అరుణ్ తేజ్ గారు తన సొంత నిధులతో సుమారు రూ.10 లక్షల రూపాయలతో ప్రైమరీ మరియు ఉన్నత పాఠశాల బిల్డింగ్ కు కొత్త రంగులను వేసి ప్రభుత్వ పాఠశాలకు ఒక కొత్త వైభవాన్ని తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి, కవిత రెడ్డి, బిజెపి డివిజన్ అధ్యక్షులు మునగాల హరీష్ రెడ్డి, నాంపల్లి శంకరయ్య, ఉపేందర్ రెడ్డి, యంజల జగన్, శ్రీధర్ గౌడ్, సిద్దు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనస్థలిపురం బ్యాంబు ట్రీ పార్క్ లో 16వ బ్లడ్ డొనేషన్ క్యాంప్

### ఎమ్మెల్యే దేవిరెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన నిర్వాహకులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం రైతుబజార్ వద్ద ఉన్న బ్యాంబు ట్రీ పార్క్‌లో మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆద్వర్యంలో ఈనెల 16వ తేదీ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబందించిన ఆహ్వాన పత్రికను నిర్వాహకులు మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్, పతంజలి యోగా సాధన సమితి ప్రధాన కార్యదర్శి గంగం శివశంకర్, హై కోర్ట్ న్యాయవాది కాజా శ్రీనివాస్, సుమన్‌గౌడ్, నాగమణిరెడ్డి, అపూర్వరెడ్డి,, పద్మ, సత్యలు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి అందజేశారు.



## ఓల్డ్ మల్కాజిగిరిలో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్కాజిగిరి లో గురువారం కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ముఖ్యంగా హనుమాన్ దేవాలయం వద్దనున్న వ్యాయ మశాల వెనక భాగాన చిన్న మోరిని పైప్ లైన్ క్రింద మార్చాలని కార్పొరేటర్, అధికారులకు సూచించారు. అదే విధంగా రోడ్లపై గుంత లను పూడ్చాలని, సర్దార్ పటేల్ నగర్ లో నాలా డిసైలటింగ్ పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ నవీన్, రమేష్,నాగరాజ్,విఠోభా, సునీల్ యాదవ్, నవీన్,చంద్రయ్య, శోభన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# హోలీ శుభాకాంక్షలు

### డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : హోలీ పండుగను పురస్కరించుకుని నగర ప్రజలకు డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి హృాఎదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, హోలీ పండుగ అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిలోకి తెచ్చే మతసామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా, స్నేహపూర్వకంగా హోలీ పండుగ సంబరాలు జరువుకోవాలని కోరారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ హోలీ వేడుకలను నిర్వహించాలని, హానికరమైన రంగుల నుండి దూరంగా ఉండాలని ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు.

## రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఎలక్ట్రానిక్ మీడియా కోశాధికారిగా మధుసూదన్ ఎన్నిక



హయత్ నగర్, మేజర్ న్యూస్ః తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు అనుబంధం టీయుడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా రంగారెడ్డి జిల్లా కోశాధికారిగా సురేపల్లి మధుసూదన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల నిర్వహించిన రెండవ మహాసభలో రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, జిల్లా అధ్యక్షుడు సలీం ఆయనను నియమిం చినట్లు ప్రకటించారు. మధుసూదన్ 19 సంవత్సరాలుగా రిపోర్టర్ గా పని చేస్తున్న మధుసూదన్ రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జాయింట్ సెక్రటరీగా పనిచేసి, ఇప్పుడు రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కోశాధికారిగా ఎన్నికయ్యాను. జిల్లాలోని ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృాఎషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవి కేటాయించినందుకు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## హోలీ సందడి




హయత్ నగర్, మేజర్ న్యూస్ః రంగుల పండుగ రానే వచ్చింది. హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో ఇప్పటికే పండుగ సందడి మొదలవగా, రంగులు అమ్ముకునే దుకాణాలు కళకళలాడుతున్నాయి. ఈసారి హెర్బల్ రంగుల వాడకంపై ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. తక్కువ ధరలకే లభించే ఈ రంగులు వాడితే ఎలాంటి అనారోగ్య సమస్యలు రావని డాక్టర్లు చెబుతున్నారు. పోలీసులు భద్రతా చర్యలు హోలీ సందర్భంగా ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటికే ఎలాంటి అంఛనీయ ఘటనలకు తావివ్వకుండా సీఐ నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రజలందరూ సంతోషంగా పండుగ జరువుకోవాలని సీఐ తెలిపారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించండి

## జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం : కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదివారం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ ఐఏఎస్‌ని స్థానిక కార్పొరేటర్ సబిహాబేగం, మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మహ్మద్ గౌసుద్దీన్, అలాగే నియోజకవర్గ కార్పొరేటర్లు జోనల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. అల్లాపూర్ డివిజన్‌లోని చాలా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో కమ్యునిటీ హాళ్లను, పునరుద్దరించాలని, అలాగే నూతన కమ్యునిటీ హాల్స్ కొరకు, సీసీ రోడ్లు, విద్యుత్ దీపాల కొరకు మరియు తదితర అంశాలపై జోనల్ కమిషనర్‌కి వినతిపత్రాన్ని అందించారు. దీనికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కార్పొరేటర్లు పగుడాల శిరీష బాబూరావు, మందాడి శ్రీనివాసరావు, రోజాదేవి, పండాల సతీష్‌గౌడ్, ముద్దం నరసింహా యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, తూము శ్రావన్ కుమార్, పగుడాల బాబూరావు, డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా కృష్ణారావు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రీనగర్ నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు గురువారం కార్పొరేటర్ సబిహాబేగం, మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మహ్మద్ గౌసుద్దీన్‌లను మర్యాద పూర్వకంగా కలిసారు. గాయత్రీనగర్ అధ్యక్షులుగా కృష్ణారావును, ఉపాధ్యక్షులుగా ప్రేమ్ కుమార్, కోశాధికారి శ్రీలత, జాయింట్ సెక్రటరీ విష్ణు, జనరల్ సెక్రటరీ రమణాచారి, నూతన కార్యకర్గ కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ గుప్తా, జితేందర్, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బిజెపి మండలాధ్యక్షుడి తోడ్పాటు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 13): మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామానికి చెందిన పోలె అలివేలు తగకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 6న మృతిచెందింది. ఈమేరకు విషయం తెలుసుకున్న భారతీయ జనతాపార్టీ మాడ్గుల మండల అధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్యయాదవ్ గురువారం ఉపాధిహామి పథకం క్షేత్రసహాయకుడు జగన్, స్థానిక నాయకులు, గ్రామస్థులతో కలిసి మృతురాలి కుటుంబీకులను పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. మృతురాలి కుటుంబీకులను పరామర్శించినవారిలో నాయకులు , గ్రామస్థులు పోలె శివ, భాస్కర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## పల్లెతాండ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 13): మాడ్గుల మండలం పల్లెతాండ మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్. శశికళ ఆధ్వర్యంలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వపరిపాలనలో భాగంగా పాఠశాల చిన్నారి బాలబాలికలే అధికారులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మండల విద్యాధికారిణిగా వి. ఇషిక, ప్రధానోపాధ్యాయులుగా బి. సురేష్, ఉపాధ్యాయులుగా వి. శశి, వి, హారిక, వి. అక్షిత, ఇ. అభిరామ్‌లు వ్యవహరించారు. సాయంత్రం పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి మండల విద్యాధికారి సర్దార్‌నాయక్ ముఖ్య అతిధిగా హాజరై ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యాబోధన చేసిన చిన్నారి బాలబాలికలను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు జి. వనజ, నిర్మాణ్ ఆర్గనైషన్ వాలీంటీర్ కె. రామకృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 13)ః బిఆర్‌ఎస్ పార్టీ నాయకురాలు, ఎమ్మెల్సి కవిత జన్మదినం సందర్భంగా కవిత నివాసం వద్ద మణికొండ మున్సిపల్ బిఆర్‌ఎస్ నాయకులతో మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి ఆద్వర్యంలో అందరు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైలార్‌దే వ్ నివాసి వికలాంగుడు అయిన నాయిని సందీప్‌రెడ్డికి వీల్‌చైర్ ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం రూపారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు కవితక్క ఎన్నొ జరుపుకొవాలని ఆమె ఆకాంక్షించారు.

## హోలి ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలి

### : జీడి బాలచందర్ గౌడ్, బీజేపీ జిల్లా కోశాధికారి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: హోలి పండుగ ప్రజలందరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని బీజేపీ జిల్లా కోశాధికారి జీడి బాలచందర్ గౌడ్ ఆకాంక్షించారు. గురువారం వెంకటేశ్వర నగర్ కాలనీలో ఆయన హోలి పర్వదినం గురించి మాట్లాడుతూ... ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ ప్రజలకు హోలి శుభా కాంక్షలు తెలిపారు. రంగు రంగుల హోలి ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం నింపాలని ఆకాంక్షించారు. రాబోయే తరాల వారికి మన పండగల గొప్పతనాన్ని తెలియజే యడం కోసం పండుగలను ఘనంగా నిర్వహించుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. భారతదేశ సంస్కృతిని ప్రపంచ దేశాలు ఎంతో గౌరవిస్తున్నాయని తెలిపారు. ఇది భావి తరాలకు శుభ సూచికం అవుతుంద న్నారు. ఎన్నో రకాల రంగులతో చిన్న పెద్ద, ఆడా మగ అనే తేడా లేకుండా ప్రజలు ఎంతో ఆనందంగా జరుపుకునే హెూలీ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు తెస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రసాయనాలతో తయారు చేసే రంగులు వాడకుండా, సహజ సిద్ధమైన రంగులు వాడి హెూలీ పండుగను ఘనంగా జరుపుకోవాలని బాలచందర్ గౌడ్ సూచించారు.

## గుబ్బంపల్లిలో ఘనంగా స్వయం పాలన దినోత్సవం..



జిల్లేడు- చౌదరి గూడెం. మేజర్ న్యూస్.( మార్చి.13): మండల పరిధిలోని గుబ్బం పల్లి లో గురువారము నాడు స్థానిక పాఠశాల లో ఘనంగా స్వయం పాలన దినోత్సవము జరిపారు. విద్యార్థులు కలెక్టర్ గా బి. శ్రావణి, డి ఇ ఓ గా సి. గావుతమి, ఎం.%వ% ఈ ఓ గా పి. విష్ణువర్ధన్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గా ఎన్. నక్షత్ర. పాఠశాల ప్రధనోపాధ్యాయులు వై. విఠల్ అద్వరియము లో స్వయం పాలన దినోత్సవము ఘనంగా జరిగింది.%వ%. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ సంస్కృ తి క కార్యక్రమాలు జరుపుకోవడం జరిగింది. విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.%వ% ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎం. ఈ. ఓ. కిరణ్ కుమార్ రెడ్డి. కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కె. సునీత. అమ్మ ఆదర్శ పాఠశాల చేర్మెన్ రమాదేవి. ఉపాధ్యాయులు సుగుణ. నిర్మల గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అర్కల కామేష్ రెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 13): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన పురస్కరించుకొని జూబ్లీహిల్స్ లోని ఆమె స్వగృహంలో కలిసి పూల బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు మీర్పేట్ కార్పోరేషన్ భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవ దేవ కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వచ్చిన అభిమానులు యువకులు బి ఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ను ఆశీర్వదించారు.

## కార్పొరేటర్ మార్నింగ్ వాక్



హయత్ నగర్, మేజర్ న్యూస్ః మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా గురువారం జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆయా కాలనీల్లో పర్యటించారు. మల్లికార్జున్ నగర్ నుంచి శ్రీ సాయినాథ్ నగర్ కాలనీకి వెళ్లే సీసీ రోడ్డు పనులు ప్రారంభమవుతుండడంతో ఆ ప్రాంతాన్ని సందర్శించి, రోడ్డుకు ఇరువైవులా ఉన్న షావులో బోర్డులను,బయటపెట్టి వ్యాపారం చేస్తున్న వారందరికీ రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలిగించవద్దన్నారు. పనులు వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు ఆదేవించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు పాల్గొన్నారు.

## సినీ దర్శకుడికి ఉప్పల అభినందన



హయత్ నగర్, మేజర్ న్యూస్ః సినీ దర్శకుడు డాక్టర్ పీసీ ఆదిత్య ఇటీవల మహాత్మా గాంధీ స్మారక పురస్కారం అందుకున్నాడు. ఆయన గురువారం టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, ఆర్యవైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తను నాగోల్లోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల మాట్లాడుతూ నిత్య ప్రయోగశిలి విలక్షణ దర్శకుడు డాక్టర్ పీసీ ఆదిత్య మరో అత్యున్నత పురస్కారం అందుకోవడం గొప్పవిషయమన్నారు. ఎందరో నూతన కళాకారులను ప్రోత్సహిస్తున్నటువంటి ఆదిత్య సినీ రంగానికి మరిన్ని సేవలు అందించి ఎన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఆదిత్య మాట్లాడుతూ తన ఆ విశ్రాంతి సినీ ప్రయాణంలో మరి కొంతమంది నూతననటీనటుల్ని సాంకేతిక నిపుణులను ప్రోత్సహిస్తానని హామీ ఇచ్చారు.

## విద్యార్థులకు ఎక్స్‌టెన్షన్ లెక్చర్




హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అనిర్దారిత ఘనంగా పద్ధతి ద్వారా అవకాశాల సమీకరణాల సాధన గురించి గురువారం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ మ్యాథమెటిక్స్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్స్ నల్గొండ అయిన టి శ్రీనివాసులు ఎక్సటెన్షన్ లెక్చర్ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సురేష్ బాబు మాట్లాడుతూ నిత్య జీవితంలో గణితశాస్త్ర ఉపయోగం ఎంతో ఉందని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, గణిత శాస్త్ర అధ్యాపకులు నక్క నరసింహ, అకాడమిక్ కోఆర్డినేటర్ నరసింహ, కెరీర్ గ్రేడ్ అండ్ ఆఫీసర్ ఆనందం దుర్గా ప్రసాద్, భౌతికశాస్త్రధిపతి ఆవేస్ పాల్గొన్నారు.